Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 294 | హైదరాబాద్ | సోమవారం 07 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# అనుచిత మాటలు వినడానికే కేసీఆర్ సభకు రావాలా?

## ముఖ్యమంత్రిగానే ఆయన సభలో అడుగుపెడతారు

### అసెంబ్లీ నెల రోజులు నిర్వహించాలి

### భారాస ఎల్పీ సమావేశ వివరాలను వెల్లడించిన హరీశ్‌రావు

'ముఖ్యమంత్రి హోదాలో అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి అనుచిత భాష వాడుతున్నారు. అలాంటి గౌరవం లేని సభకు కేసీఆర్ వెళ్లాల్సిన అవసరం లేదు. సభ్య సమాజం తలదించుకొనే వ్యాఖ్యలతో జరుగుతున్న చర్చలో తెలంగాణ సాధించిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ పాల్గొనకూడదని భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఏకగ్రీవంగా నిర్ణయించారు' అని భారాస శాసన సభాపక్ష ఉపనేత టి.హరీశ్‌రావు వెల్లడించారు. ఎన్టీఆర్, జయలలిత, చంద్రబాబు లాంటి నేతలను సభలో అవమానిస్తే... వారు సమావేశాలను బహిష్కరించి, ప్రజాక్షేత్రంలో గెలిచి మళ్లీ ముఖ్యమంత్రులుగా అడుగుపెట్టారని, కేసీఆర్ కూడా అదేబాటలో మళ్లీ సీఎంగానే శాసనసభలో అడుగుపెడతారని స్పష్టంచేశారు.



**హైదరాబాద్, సెప్టెంబరు 06 (ప్రజాతీర్పు)**

సోమవారం నుంచి ప్రారంభంకానున్న అసెంబ్లీ, శాసనమండలి సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై భారాస అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లిలో ఆదివారం భారాస ఎల్పీ సమావేశం నిర్వహించారు. అనంతరం చర్చించిన వివరాలను పార్టీ ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద, విజయుడు, కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితరులతో కలిసి హరీశ్‌రావు మీడియాకు వెల్లడించారు. "కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, దళిత, గిరిజన, బీసీ వర్గాలను నిలువునా మోసం చేశారు. ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించడానికి కనీసం నెల రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నడపాలని బీఏసీ సమావేశంలో భారాస పక్షాన గట్టిగా డిమాండ్ చేయాలని నిర్ణయించాం. 22ఏ కింద భూములను నిషేధిత జాబితాలో

-2వ పేజీలో



# మళ్లీ బీఆర్ఎస్ సునామీ!

## పార్టీ ఎవరికి బీఫాం ఇచ్చినా గెలిచే పరిస్థితి: కేసీఆర్

- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన అట్టర్ ఫ్లాప్.. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- సాగునీటి కోసం లక్షలాది మందితో త్వరలో ప్రత్యక్ష కార్యాచరణ
- హామీల అమలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగం, తాగునీరు, ఉద్యోగుల సమస్యలపైనా పోరాటం
- అసెంబ్లీ, మండలిలో ప్రజల గొంతు వినిపించాలి.. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డిపై ప్రభుత్వాన్ని నిలదీయాలి
- ఎర్రవెల్లిలో నేతలకు అధినేత దిశానిర్దేశం

రాష్ట్రంలో రాజకీయంగా మళ్లీ బీఆర్ఎస్ సునామీ రాబోతోందని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. 'కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన అట్టర్‌ఫ్లాప్ అయింది. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎవరికి బీఫాం ఇచ్చినా గెలిచే పరిస్థితి ఉంది.

**హైదరాబాద్, సెప్టెంబరు 06 (ప్రజాతీర్పు)**

అలా అని పార్టీ నేతలు, కార్యకర్తలు రిలాక్స్ కావొద్దు. ప్రజల్లో ఉంటూ నిరంతరం పోరాడాలి..' అని చెప్పారు. సోమవారం నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో

-2వ పేజీలో

# ఉద్యోగుల ఆరోగ్యభద్రత ప్రభుత్వ ప్రాధాన్యం

## ఈహెచ్ఎస్ అమలులో రాజీ ప్రసక్తే లేదు

### ప్రస్తుతం 354 ప్రైవేట్ ఆస్పత్రులు..త్వరలో మరిన్ని ఆస్పత్రుల చేరికకు చర్యలు

### ట్రస్టు బోర్డు భేటీలో డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్, సెప్టెంబరు 06 (ప్రజాతీర్పు)**



ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యభద్రత విష యం లో ప్రజాప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో పనిచేస్తోందని డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఉద్యోగుల ఆరోగ్యా నికి సంబంధించిన ఎంప్లాయిస్ హెల్త్‌స్కీమ్ (ఈహెచ్ఎస్) అమలులో ఎలాంటి రాజీ ఉండదని వెల్లడించారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆదివారం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఈహెచ్ఎస్ ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, డిపెండెంట్లకు అనారోగ్య సమయంలో ఆర్థిక, మానసిక ఇబ్బందులు

-2వ పేజీలో



# ఢిల్లీలో కుప్పకూలిన భవనం ఐదుగురు మృతి

## 9 మందిని కాపాడిన రెస్క్యూ బృందాలు

### శిథిలాల కింద మరో 15 మంది?

### గాయాలైన వారికి ఏయిమ్స్ ట్రామా కేర్‌లో చికిత్స

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 06 (ప్రజాతీర్పు)**

ఢిల్లీలో ఐదంతస్తుల పాత భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. భవనంలో చిక్కుకుపోయిన వారి సంఖ్యపై స్పష్టత లేదు. ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో ఢిల్లీ ఆర్‌కేపురంలోని సత్యనికేతన్ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. బేస్‌మెంట్‌లో తవ్వకాలు జరుగుతుండగా 'హాస్టల్ డేస్' అనే

-2వ పేజీలో



# భవిష్యత్ సాంకేతికతల కీలక కేంద్రంగా తెలంగాణ

## నీతి ఆయోగ్ సభ్యుడు డా.వీకే సారస్వత్‌తో మంత్రి శ్రీధర్‌బాబు భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 06 (ప్రజాతీర్పు)**

రాబోయే రోజుల్లో అధునాతన ఫొటోనిక్ ప్యాకేజింగ్, కో-ప్యాకేజ్డ్ ఆప్టిక్స్ లాంటి భవిష్యత్ తరం సాంకేతికతల్లో తెలంగాణను కీలక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈమేరకు నిపుణులు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలతో కలిసి సమగ్ర

-2వ పేజీలో



# దేశానికి డ్రగ్స్ నుంచి విముక్తి

## రోడ్‌మ్యాప్‌తో ముందుకు..

### 2029 మాదకద్రవ్య రహిత దేశంగా భారత్

### అక్రమ ధనం ఉగ్రవాదానికి వినియోగం

### సీఎంను అభినందించిన కేంద్రమంత్రి అమిత్ షా

**గోవా, సెప్టెంబర్ 6**

భారతదేశాన్ని మాదకద్రవ్యాలు నుంచి 2029 వరకు విముక్తి కల్పిస్తామని, మాదకద్రవ్య రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆదివారం గోవా పర్యటనలో ఉన్న ఆయన సీఎం ప్రమోద్ సావంత్‌తో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మాదకద్రవ్యాలను పూర్తిగా నిరోధించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో కూడిన రోడ్‌మ్యాప్‌ను రూపొందించామని స్పష్టం చేశారు. ఈ కార్యాచరణ ద్వారా

-2వ పేజీలో



# నదీ జలాలపై బీఆర్ఎస్‌ది బోగస్ ప్రచారం

## నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**కోదాడ, సెప్టెంబరు 06 (ప్రజాతీర్పు)**

కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, తాము అధికారంలోకి వచ్చిన రెండేళ్ల ఎనిమిది నెలల కాలంలో తెలంగాణ నీటి వాటా కోసం అన్ని వేదికలపై సమర్థంగా పోరాటం చేస్తున్నామని, ఈ విషంలో బీఆర్ ఎస్, ఇతర ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కోదాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నదీజలాల విషయంలో ఎలాంటి రాజీపడకుండా ట్రిబ్యునల్స్, కేఆర్ఎంబీ, కేంద్రప్రభుత్వం వద్ద తెలంగాణ ప్రభుత్వం తమ వాదనలు వినిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో నీటిపారుదల శాఖను భ్రష్టు పట్టించిందని, కోటి 81 లక్షల రూపాయలు ఖర్చు చేసి

-2వ పేజీలో

# మళ్లీ బీఆర్ఎస్ సునామీ!

(మొదటి పేజీ తరువాయి)



ఆదివారం ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ఎల్పీ సంయుక్త సమావేశాన్ని కేసీఆర్ నిర్వహించారు. దాదాపు 3 గంటల పాటు సాగిన ఈ భేటీలో.. అసెంబ్లీ, మండలిలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంతో పాటు రాష్ట్రంలోని ప్రధాన ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు.

'కాంగ్రెస్‌ది థర్డ్‌క్లాస్ పాలన. తెలంగాణ రైజింగ్ కాదు.. డౌన్‌ఫాల్ వైపు వెళ్లింది. కాంగ్రెస్‌కు నూకలు చెల్లాయని అర్థమైంది. అందుకే ఆ పార్టీ నేతలు దోపిడీకి పాల్పడుతున్నారు. తెలంగాణ రైజింగ్ కాదు.. డౌన్‌ఫాల్ వైపు వెళ్లింది. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అసెంబ్లీని అధికార పక్షం బూతు కూతలకు వేదికగా మార్చింది. పాలన చేతకాక చిల్లర మాటలతో కాలం వెళ్లదీస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతిపక్షంగా ప్రజల గొంతును ఉభయ సభల్లో బలంగా వినిపించే బాధ్యత బీఆర్ఎస్‌పైనే ఉంది. ప్రజల జెండానే బీఆర్ఎస్ ఎజెండాగా ఉండాలి., ప్రతి చర్చలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పనిసరిగా పాల్గొనాలి. శాసనమండలి కూడా పాత భవనంలోకి వచ్చిన నేపథ్యంలో రెండు సభల్లో పార్టీ సభ్యులు మరింత సమన్వయంతో వ్యవహరించాలి..' అని కేసీఆర్ సూచించినట్లు తెలిసింది.

కాళేశ్వరం ప్రాజెక్టులను వినియోగించుకోవచ్చుని కోవచ్చుని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసినా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. మేడిగడ్డ వద్ద అవసరమైన చిన్నపాటి మరమ్మతులు చేపట్టి ప్రాజెక్టులను వినియోగంలోకి తెస్తే దాదాపు 13 జిల్లాల రైతాంగానికి ప్రయోజనం కలుగుతుంది. అయినా నీటిని ఎత్తిపోసేందుకు ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో నీళ్లున్నా తెలంగాణ పంటలకు విడుదల చేయడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు 90 శాతం పూర్తి చేసిన పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదు? కాళేశ్వరం, పాలమూరురంగారెడ్డి అంశాలపై అవసరమైతే ఉభయ సభలను స్తంభింపజేయాలి. వీటి విషయంలో ఇదే నిర్లక్ష్యం కొనసాగితే సాగునీటి కోసం లక్షలాది మంది రైతులు, కార్యకర్తలతో కలిసి నేనే స్వయంగా ప్రత్యక్ష కార్యాచరణ చేపడతా. సాగునీటి కోసం త్వరలో మరో యుద్ధానికి సిద్ధమవుదాం..' అని కేసీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 'పేద విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. దీనిపై విద్యార్థుల తరఫున అసెంబ్లీ వేదికగా గళం విప్పాలి. పాలిటెక్నిక్ విద్యను దెబ్బతీసేలా జీవో 97 తీసుకొచ్చిన ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించాలి. ఎన్నికలకు ముందు లక్షలాది ఉద్యోగాల హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు జాబ్ క్యాలెండర్, ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో ఎందుకు విఫలమైందో నిలదీయాలి. ప్రభుత్వ పాఠశాలలను తగ్గించే ప్రయత్నాలు, గురుకులాల నిర్వహణలో వైఫల్యాలు, విద్యార్థులు, బాలికల మరణాలపై ప్రభుత్వం సమాధానం చెప్పేలా చేయాలి. పేదలు, మధ్యతరగతి ప్రజల పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి అత్యవసర పరిస్థితుల్లోనూ విక్రయించుకోలేని పరిస్థితి కల్పించడంపైనా పోరాడాలి.

మిషన్ భగీరథ వ్యవస్థను నిర్వీర్యం చేసి తాగునీటి సమస్యను తీవ్రతరం చేశారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం తీసుకొస్తున్న నిర్ణయాలు ఉచిత విద్యుత్‌కు ముప్పుగా మారే ప్రమాదం ఉంది. వ్యవసాయానికి ప్రత్యేక డిస్కం ఏర్పాటు వెనుక కుట్ర ఉంది. రిటైర్డ్ ఉద్యోగులకు పీఎఫ్ వంటి బకాయిలు చెల్లించకపోవడం, పీఆర్సీ పెండింగ్, ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. ఫార్మాసిటీని రద్దు చేసి ఫ్యూచర్ సిటీ పేరుతో భూముల వ్యవహారాన్ని తెరపైకి తీసుకురావడం, సింగరేణిలో అవినీతి, ప్రభుత్వ భూముల విక్రయాలు, మెట్రో నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకోవడం, గోదావరికావేరి నదుల అనుసంధానం వంటి అంశాలపై ఉభయ సభల్లో ప్రశ్నించాలి. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడం, మహిళలపై దాడులు పెరగడం, అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం వంటి అంశాలపైనా కాంగ్రెస్‌ను ఎండగట్టాలి..' అని కేసీఅర్ స్పష్టం చేశారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారంటీలు, హామీలను వెయ్యి రోజులైనా అమలు చేయలేకపోయిన ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాలు విజయవంతం కావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. కేటీఆర్, పార్టీ ముఖ్య నేతలు, జిల్లా నాయకత్వం, కార్యకర్తలను అభినందించారు. తాను అసెంబ్లీకి హాజరయ్యే అంశంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అభిప్రాయాలను కేసీఆర్ కోరగా.. ప్రస్తుత సభ గౌరవ సభగా కాకుండా 'కౌరవ సభ'గా మారిందని సభ్యులు అభిప్రాయపడినట్లు తెలిసింది.



# దేశానికి డ్రగ్స్ నుంచి విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాలు, కేంద్రం విడివిడిగా కాకుండా సమన్వయంతో ముందుకు వెళుతున్నాయని చెప్పారు. మాదకద్రవ్యాల ద్వారా వచ్చే అక్రమ ధనాన్ని ఉగ్రవాదానికి వినియోగిస్తున్నారని వివరించారు. ఈ సమస్య ప్రపంచవ్యాప్తంగా ఉందన్నారు. ఈ వ్యవస్థలను సమూలంగా మార్చామని, బాధితులకు మద్దతు అందజేస్తున్నామని చెప్పారు. గతంలో చిన్నచిన్న వారిని పట్టుకొని చేతులు దులుపుకునే వారని చెప్పారు. కానీ తమ ప్రభుత్వం దీన్ని జాతీయ ప్రాధాన్యత అంశం కింద చేర్చడంతో పూర్తి నెట్‌వర్క్ మూలాల వరకు వెళుతున్నామని చెప్పారు. నార్కో కో ఆర్డినేషన్ సెంటర్, ఎన్‌సీబీ, సీసీటీఎన్ఎస్‌లను పటిష్ఠం చేశామన్నారు. చట్టాలను మరింత పటిష్ఠం చేశామన్నారు. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి డార్క్‌నెట్, ఎన్‌క్రిప్టెట్, క్రిప్టో చెల్లింపులు, డెడ్ డ్రాప్ వంటి వాటిపై దర్యాప్తు చేస్తూ ఉక్కుపాదం మోపుతున్నామని షా వివరించారు. 2019 నుంచి 2026 జూలై మధ్య 36 దేశాల్లోనే 274 మంది నిందితులను పట్టుకున్నామని, న్యాయస్థానాల ముందు హాజరుపరిచామన్నారు. 182 మందికి రెడ్ కార్నర్ నోటీసులు అందజేశామన్నారు. రూ. 17,874 కోట్ల ఆస్తులను సీజ్ చేశామన్నారు. ఇంత పెద్ద మొత్తంలో చర్యలు చేపట్టేందుకు 14కు పైగా కేంద్ర ఏజెన్సీలను 'భారత్‌పోల్'తో అనుసంధానించామన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 తరువాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని చెప్పారు. నక్సలిజాన్ని అంతం చేశామని, ఈశాన్య ప్రాంతంలో 10వేల మంది ఆయుధాలు విడిచిపెట్టేలా చేశామని చెప్పారు. గోవాలో చట్టవ్యతిరేక కార్యలాపాలు తగ్గడంపై సీఎం, పోలీసులను అభినందించారు.

## భవిష్యత్ సాంకేతికతల
# కీలక కేంద్రంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)



కార్యచరణ ప్రణాళికను రూపొందించడంపై దృష్టి సారించామన్నారు. సచివాలయంలో ఆదివారం నీతి అయోగ్ సభ్యుడు డా.వీకే సారస్వత్‌తో శ్రీధర్‌బాబు భేటీ అయ్యారు. సిలికాన్ ఫొటోనిక్స్ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొనేలా 'తెలంగాణ సిలికాన్ ఫొటోనిక్స్ మిషన్'కు దశలవారీ వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడంపై చర్చించారు. ఫొటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ భవిష్యత్ కార్యాచరణ, ఇండియా సెమీకండక్టర్ మిషన్-2.0తో 'తెలంగాణ సిలికాన్ ఫొటోనిక్స్ మిషన్'ను అనుసంధానించేందుకు ఉన్న అవకాశాలపై సమీక్షించారు. త్వరలో ఏర్పాటు చేయనున్న 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటమ్ కంప్యూటింగ్'లో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సారస్వత్‌ను శ్రీధర్‌బాబు ఆహ్వానించారు. ఫొటోనిక్స్, క్వాంటమ్ కంప్యూటింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే అడ్వైజరీ కౌన్సిల్‌కు నేతృత్వం వహించాలని కోరారు. ఫొటోనిక్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ లాంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని సారస్వత్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, ఫొటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ సీఈవో ఏఎస్ రమేశ్ పాల్గొన్నారు.

# నదీ జలాలపై బీఆర్ఎస్‌ది బోగస్ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)



అదనంగా ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని విమర్శించారు. రూ.80 వేల కోట్లు ఖర్చుపెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని, పాలమూరురంగారెడ్డి ప్రాజెక్ట్‌కు రూ.27 వేల కోట్లు, సీతారామ ప్రాజెక్ట్‌కు రూ.8 వేల కోట్లు ఖర్చుపెట్టారని ఈ రెండు ప్రాజెక్టులతో ఒక్క ఎకరం ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదని ఉత్తమ్ తెలిపారు. గౌరవెల్లి, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేయలేదని, తాము చిత్తశుద్ధితో ఈ ప్రాజెక్టులను సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో పూర్తిచేసి రైతులకు సాగు నీరందిస్తామన్నారు.



## ఢిల్లీలో కుప్పకూలిన భవనం
# ఐదుగురు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఈ భవనం కూలిపోయిందని స్థానికులు తెలిపారు. భవనంలో 25 మంది వరకు విద్యార్థులు ఉండొచ్చన్నారు. భవనం కూలిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహాయక చర్యలు చేపట్టామన్నారు. ఈ భవనం 50 ఏళ్ల క్రితం నాటిదని మొత్తం 25 గదులుండగా, 50 మంది వరకు విద్యార్థులు ఉండేవారని తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్, ఢిల్లీ పోలీసులు, అగ్నిమాపక దళం, క్యాట్ అంబులెన్స్, అత్యవసర సేవల బృందాలు రెస్క్యూ చర్యలను చేపట్టాయి. 9 మందిని రక్షించగా, మరో 15 మంది చిక్కుకుపోయి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. గాయపడిన వారిని ఏయిమ్స్ ట్రామా కేర్ సెంటర్‌కు తరలించి చికిత్స అందజేస్తున్నారు. గురుగ్రామ్‌లో ఉండే భవన యాజమాని ఆనంద్ బన్సల్‌గా గుర్తించి అతనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా కళాశాలలు, కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, కార్యాలయాలు ఉండటంతో అత్యధికంగా విద్యార్థులు ఇక్కడ హాస్టళ్లు, పెయింగ్ గెస్ట్ భవనాల్లో ఉంటుంటారు.

**సహాయక చర్యల్లో సీఎం రేఖాగుప్తా..**

ఈ ఘటనపై ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆమె స్వయంగా ఆ ప్రాంతానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి దోషులను వదిలిపెట్టబోమన్నారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ(ౡతీఱవ వీఱఅఱర్‌వతీ చీఱతీవఅఎతీఋ వీశీఎఱ), కేంద్రమంత్రి అమిత్ షాలు విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి అత్యాధునిక వైద్యం అందించాలని, వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, ఆప్ పార్టీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల్లో మంచి హాస్టల్‌లు లేకపోవడం వల్లే విద్యార్థులు ఇటువంటి భవనాల్లో ఉండక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# అనుచిత మాటలు వినడానికే కేసీఆర్ సభకు రావాలా?

(మొదటి పేజీ తరువాయి)



పెట్టి రైతులను ఇబ్బందిపెడుతున్న తీరుపై, కరెంట్ కోతలు, రుణమాఫీ వైఫల్యం, పాలిటెక్నిక్ జీవో 97 రద్దు, సింగరేణి కుంభకోణాలు, పీఆర్సీ, డీఏలు, ఈహెచ్ఎస్ ఫెయిల్యూర్ వంటి అన్ని అంశాలపైనా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం. రాష్ట్రంలో 30 లక్షల మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తు అంధకారమవుతోంది. విద్యార్థుల పక్షాన అవసరమైతే సభను స్తంభింపజేసైనా న్యాయం జరిగే దాకా కొట్లాడతాం. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రాబోయే రోజుల్లో కేసీఆర్ స్వయంగా లక్షల మందితో ప్రత్యక్ష ఉద్యమానికి నాయకత్వం వహిస్తారు. పాలన చేతకాక ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటూ.. ఆ అసహనంలో సీఎం రేవంత్‌రెడ్డి 'కేసీఆర్ రాజీనామా' అంటూ కొత్త డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీశారు. దేవుళ్ల మీద ఒట్టేసి మాట తప్పిన ముఖ్యమంత్రే రాజీనామా చేయాలి. పక్క రాష్ట్రాల్లో మాజీ సీఎంలకు భద్రత కల్పించడం లేదా? కనీసం వార్డు మెంబర్ కూడా కాని సీఎం సోదరుడికి నలుగురు గన్‌మెన్లు పెట్టి, భద్రత కోసం రూ.40 కోట్లు ఎలా ఖర్చు చేశారో సీఎం సమాధానం చెప్పాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఆదివారం హైదరాబాద్‌లో ఆయనను కలిసి తమ ఇబ్బందులను అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంటే ముఖ్యమంత్రికి ఎందుకంత కక్ష? తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి' అని డిమాండ్ చేశారు.



# ఉద్యోగుల ఆరోగ్యభద్రత ప్రభుత్వ ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

తలెత్తకుండా ఆరోగ్య భద్రత కల్పిం చాలన్న ఉద్దేశంతోనే హెల్త్ స్కీమ్ అమల్లోకి తీసుకొచ్చిం దన్నారు. దశాబ్దాలుగా ఉద్యోగులు ఎదురుచూస్తున్న సమస్యను మానవీయ కోణంలో పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈహెచ్ఎస్ పథక రూపకల్పన, విధివిధానాలపై ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి వారి సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాకే విధివిధానాలు ఖరారు చేశామని భట్టి తెలిపారు. ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూనే ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే ఈహెచ్ఎస్‌లో 354 ప్రైవేట్ ఆస్పత్రులు ఉన్నాయని, మరికొన్ని ఆస్పత్రులను డీమ్డ్ ఎంప్యానెల్డ్ విధానంలో చేర్చినట్టు వెల్లడించారు. ఆయా ఆస్పత్రుల యాజమాన్యాలతో అధికారులు సమావేశాలు నిర్వహించి పథకం సజావుగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులకు హెల్త్ కార్డుల జారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను గత పదేళ్లుగా ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని భట్టి విక్రమార్క విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని హెల్త్‌కార్డు పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఉద్యోగుల ఆరోగ్యం, వారి కుటుంబాల సంక్షేమం విషయంలో ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా, కమిట్‌మెంట్‌తో పనిచేస్తోందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, జీఏడీ స్పెషల్ సీఎస్ మహేశ్‌దత్ ఎక్కా, ఆరోగ్య, వైద్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తూ, ఈహెచ్ఎస్ సీఈఓ హనుమంతు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల
# ఆగడాలపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్

- ట్రాన్స్‌జెండర్ల బలవంతపు వసూళ్లపై స్పెషల్ డ్రైవ్‌కు డీజీపీ ఆదేశం
- గతంలోనూ ఇలాంటి దందాలను అరికట్టామని వెల్లడి
- చింతల్‌లో గృహప్రవేశం వద్ద రూ. 50 వేలు డిమాండ్ చేసిన ఘటన వైరల్
- ప్రభుత్వ ప్రోత్సాహంతో పలువురు ట్రాన్స్‌జెండర్లు మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంస
- అన్ని కమిషనరేట్ల పరిధిలో తనిఖీలు చేపట్టాలని పోలీసులకు సూచన

సెప్టెంబరు 06 (ప్రజాతీర్పు)

కొందరు ట్రాన్స్‌జెండర్లు శుభకార్యాల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి బెదిరింపులు, దోపిడీలను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా




మరోసారి ప్రత్యేక డ్రైవ్ (స్పెషల్ డ్రైవ్) చేపట్టాలని అన్ని కమిషనరేట్ల సీపీలను ఆదేశించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని చింతల్‌లో ఓ గృహప్రవేశ వేడుకలో ట్రాన్స్‌జెండర్లు రూ. 50,000 డిమాండ్ చేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో డీజీపీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. సెప్టెంబర్ 4న చింతల్ ప్రాంతంలో ఓ కుటుంబం తమ నూతన గృహంలోకి ప్రవేశించేందుకు రాగా, కొందరు ట్రాన్స్‌జెండర్లు వారిని అడ్డుకున్నారు. ఇంట్లోకి వెళ్లాలంటే రూ. 50,000 ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. అంత మొత్తం ఇచ్చుకోలేమని బాధితులు చెప్పినా వినకుండా అసభ్యంగా ప్రవర్తించి, శాపనార్థాలు పెట్టారని బాధితురాలు వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించడంతో, ఇలాంటి వసూళ్ల దందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు పోలీసులను కోరారు. ఈ ఘటనపై స్పందించిన డీజీపీ సీవీ ఆనంద్, ఇటీవల కాలంలో ఇలాంటి ఫిర్యాదులు తన దృష్టికి వస్తున్నాయని అంగీకరించారు. తాను హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి బెగ్గింగ్ రాకెట్లు, బలవంతపు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నియంత్రించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ అదే తరహా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అదే సమయంలో, ట్రాన్స్‌జెండర్ల జీవనోపాధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని డీజీపీ ప్రస్తావించారు. ప్రభుత్వ చొరవతో ఎందరో ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు పొంది ఎలాంటి ఫిర్యాదులు లేకుండా మంచి పేరు తెచ్చుకుంటున్నారని ఆయన వివరించారు.



# చిన్నారి పై లైంగిక దాడికి పాల్పడ్డ కిష్టయ్య

- టూ టౌన్ ఎస్సై సిహెచ్ తిరుపతి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 6**

నిన్నటి రోజున అనగా తేదీ 05.09.26 అందాద సాయంత్రం 7:30 సమయంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని లో బాధిత పాప వారి ఇంటి ముందు ఆడుకుంటుండగా వారి ఇంటికి దగ్గరలో ఉండే కాంపెల కిష్టయ్య పాపను తన ఇంటికి తీసుకొనివెళ్లి పాప మీద లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీనితో పాప భయపడి పోయి ఏడ్చుకుంటూ వారి ఇంటికి పరిగెత్తుకొని రాగ పాప తల్లి విషయం తెలుసుకొని పిర్యాదు ఇవ్వగా బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై సి హెచ్ తిరుపతి కేసు నమోదు చేయగా బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్ హనోక్, కేసు దర్యాప్తు చేసి ఈ రోజు మధ్యాహ్నం సమయంలో నిందుతుడు కాంపెల కిష్టయ్య ను అరెస్ట్ చేసి గౌరవ న్యాయ స్థానం ముందు హాజరుపరిచగా న్యాయస్థానం మేజిస్ట్రేట్ నిందుతుడిని రిమాండు కు పంపించారు.

# బాల్య వివాహాలపై పోరాటానికి ఐరాస చారిత్రాత్మక గుర్తింపు:

- నవంబర్ 27న 'అంతర్జాతీయ బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవం'

**(వినోద్, ప్రజా తీర్పు, ?న్యూయార్క్/హైదరాబాద్) సెప్టెంబర్ 06**



సమాజంలో వేరూనుకుపోయిన బాల్య వివాహాల నిర్మూలనకు గాను అంతర్జాతీయ స్థాయిలో భారీ చారిత్రాత్మక గుర్తింపు లభించింది. ప్రతి ఏటా నవంబర్ 27వ తేదీని లిబాల్య వివాహాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం గా ప్రకటిస్తూ ఐక్యరాజ్యసమితి (ఐరాస) సాధారణ సభ ఏకగ్రీవంగా చారిత్రాత్మక తీర్మానాన్ని ఆమోదించింది. ?'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' సంస్థ వ్యవస్థాపకుడు భువన్ రిభు నేతృత్వంలో వచ్చిన ఈ ప్రతిపాదనకు భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 67 దేశాలు తమ పూర్తి మద్దతును తెలిపాయి.

### ప్రపంచ సంకల్పంగా మారిన భారత ఉద్యమం

ఐరాస తీసుకున్న ఈ నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో బాలల హక్కుల కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ 'అశ్రిత' హర్షం వ్యక్తం చేస్తూ పూర్తయిన తీర్మానాన్ని స్వాగతించింది. హైదరాబాద్‌లో ఇప్పటివరకు 242 బాల్య వివాహాలను చట్టపరంగా అడ్డుకోగలిగామని అశ్రిత సంస్థ డైరెక్టర్ ఎస్. నాగరాజు ఈ సందర్భంగా తెలిపారు. భారతదేశంలో చిన్నగా ప్రారంభమైన 'బాల వివాహ్ ముక్త్ భారత్' ప్రచారం నేడు ప్రపంచ దేశాల సంకల్పంగా మారడం ఎంతో గర్వకారణమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అయితే, ఈ దురాచారాన్ని కేవలం చట్టాల ద్వారానే కాకుండా ప్రజల్లో విస్తృత అవగాహన, బాలికల విద్యకు ప్రాధాన్యత మరియు సంక్షేమ పథకాల సక్రమ అమలు ద్వారానే సమూలంగా నిర్మూలించడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

### మహా ఉద్యమంలా 'జేఆర్‌సీ' పోరాటం

దేశవ్యాప్తంగా 782 జిల్లాల్లో ప్రభుత్వ భాగస్వామ్యంతో శ్రమిస్తూ, ఇప్పటివరకు సుమారు 55 లక్షలకు పైగా బాల్య వివాహాలను నివారించినట్లు జేఆర్‌సీ ప్రతినిధులు వెల్లడించారు. ఐరాస నిర్ణయంతో రాబోయే రోజుల్లో బాలల రక్షణ, బాలికల హక్కుల పరిరక్షణకు అంతర్జాతీయ స్థాయిలో మరింత బలం చేకూరనుంది.



# ఎన్ని యాత్రలు చేసినా కేటీఆర్ ను ఓడించలేరు..

## సిఎం సార్ వెయ్యి కోట్లతో సిరిసిల్లకు రండి...

**(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ప్రజా తీర్పు ఎల్లారెడ్డిపేట) సెప్టెంబర్ 6**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పై దండయాత్ర చేసి కేటీఆర్ ను ఓడిస్తామని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎల్లారెడ్డిపేట బిఆర్ ఎస్వీ నేతలు మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ ఎస్వీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు సింగారం దేవరాజ్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా నకిరేకల్ లో జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల, సిద్దిపేట పై దండయాత్ర చేస్తామని ఈ రెండు స్థానాలను వచ్చే ఎన్నికల్లో గెలిపించుకుంటామని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్ని యాత్రలు చేసినా ఈ రెండు స్థానాలు కాంగ్రెస్ గెలిచే పరిస్థితి లేదన్నారు. కేటీఆర్ నేతృత్వంలో సిరిసిల్ల రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని ఈప్రాంత ప్రజలకు కెసిఆర్ ప్రభుత్వం ద్వారా సంక్షేమ ఫలాలు ఎంతగానో అందాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి సిరిసిల్ల కి వస్తే 1000 కోట్ల నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాజకీయ విమర్శలు కాకుండా ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా నిధులు కేటాయించి సిరిసిల్లలో సమావేశం నిర్వహిస్తే తాము స్వాగతిస్తామన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని , 33 నెలల కాంగ్రెస్ పాలనలో రైతులు, యువకులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. యూరియా యాప్ తో రైతాంగం కొట్టుమిట్టాడుతుంటే కాంగ్రెస్ పాలకులు పట్టింపు లేకుండా వ్యవహరించారని విమర్శించారు. సిరిసిల్ల కు వచ్చే ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడి ప్రజల సంక్షేమం కోసం ఎలాంటి ప్రణాళికలు రూపొందించారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ,కేటీఆర్ ల పై పదేపదే రాజకీయ విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకోవడమే తప్ప ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమవుతుందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు డిపాజిట్లు దక్కవని పేర్కొన్నారు. కేటీఆర్ ను ఈ ప్రాంత ప్రజలు ఐదుసార్లు గెలిపించారని ప్రజల కష్టసుఖాల్లో నిరంతరం ఉండే లీడర్ ను ప్రజలు ఎప్పటికీ వదులుకోరని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అజ్మీర తిరుపతి, అందె సురేష్, ప్రమోద్, మధు, గణేష్, రాము, బాబు, పాల్గొన్నారు

# పురావస్తు శాఖ అనుమతి రాగానే యోగా నరసింహస్వామి ఆలయ పునర్ నిర్మాణం..

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..
- భూమి పూజకు తరలి రావాలని మంత్రి పిలుపు..

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 6.**



ధర్మపురి క్షేత్రంలోని శ్రీ యోగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ విస్తరణకు పురావస్తు శాఖ అనుమతి రాగానే ఆలయ విస్తరణ పనులు చేపడతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ సోమవారం తెల్లవారుజామున నిర్వహించే భూమి పూజ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణ భూమి పూజకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు భూమి పూజ కార్యక్రమానికి హాజరు అవుతున్నట్లు మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉగ్ర నరసింహ స్వామి పునర్ నిర్మాణ పనులను గోదావరి పుష్కరాల లోపు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ధర్మపురి లోని శ్రీ యోగా లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్ నిర్మాణం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పురావస్తు శాఖ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండటంతో కేంద్ర పురావస్తు శాఖ నుంచి అనుమతి రాగానే శ్రీ యోగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడతామని మంత్రి తెలిపారు. సోమవారం తెల్లవారుజామున 2గంటల 48 నిమిషాలకు భూమి పూజ కార్యక్రమానికి ధర్మపురి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, వేముల రాజు తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# సాగు భరోసాగా నిజాంసాగర్ 1500 క్యూసెక్కుల నీటి విడుదల

**నిజాంసాగర్ / సెప్టెంబర్ 06( ప్రజా తీర్పు ):**

నిజాంసాగర్, సెప్టెంబర్ 6: నిజాంసాగర్ ప్రాజెక్టులో ఆదివారం నీటిమట్టం 1401.33 అడుగులకు చేరినట్లు ప్రాజెక్టు ఏఈఈ సాకేత్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 12.869 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు చెప్పారు. ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 17.802 టీఎంసీలుగా ఉంది.ప్రాజెక్టులోకి ప్రస్తుతం ఎలాంటి నీటి ప్రవాహం (ఇన్‌ఫ్లో) లేదని అధికారులు వెల్లడించారు. అయితే ప్రధాన కాలువ ద్వారా 1,500 క్యూసెక్కుల నీటిని వానాకాలం పంట సాగు కోసం విడుదల కొనసాగుతున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచించారు.



# గుల్లకోటలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్ 05 :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని గుల్లకోట గ్రామానికి మొదటి విడతలో మంజూరైన 770 స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం గౌడ్ ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో పంపిణీ చేశారు. గ్రామంలో 2 రేషన్ దుకాణాలు ఉండగా 1191 రేషన్ కార్డులు పాతవి ఉన్నాయని, మొదటి విడతలో మంజూరైన 770 కార్డులను పంపిణీ చేశామని, మిగతా కార్డులను ప్రభుత్వం నుండి మంజూరి కాగానే అందజేస్తామని లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సర్పంచ్ మల్లేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అరిగెల జయ -రవి, రేషన్ షాప్ డీలర్లు పాలకుర్తి సుభాష్, గౌరు స్వర్ణలత, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బిసగోని సత్యం గౌడ్, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్, రేవంత్ రెడ్డి ఎవరు రాజీనామా చేసినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు!

- ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే రాజీనామాల రాజకీయం: సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం

**(కరీంనగర్, ఇమ్రాన్ జోహ్రా , ప్రజా తీర్పు) సెప్టెంబర్ 6**



రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలను పక్కదారి పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీలు రాజీనామాల రాజకీయాలు చేస్తున్నాయని సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం విమర్శించారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఎవరు రాజీనామా చేసినా ప్రజలకు ఒరిగేదేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, హామీలు అమలు చేయకపోతే ప్రజా సమస్యలపై గళమెత్తి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్.. రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలంటూ ధర్నాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం, కాలయాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం పోరాడాలని సూచించారు. రాజీనామాలపై కాకుండా ప్రజల సమస్యలపై రాజకీయ పార్టీలు దృష్టి సారించాలని ఆయన అన్నారు.

### నాలుగేళ్లుగా రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయరా?

స్మార్ట్ సిటీగా ఎంపికైన కరీంనగర్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సత్యం విమర్శించారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపనలు చేసి పాలాభిషేకాలు చేసుకున్నారని, నాలుగేళ్లు గడిచినా పనులు పూర్తి కాకపోవడం సిగ్గుచేటని అన్నారు. రైల్వే గేటు పడిన ప్రతిసారీ భారీగా ట్రాఫిక్ నిలిచిపోతుండటంతో అంబులెన్స్‌లు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ట్రాఫిక్ క్లియర్ కావడానికి సుమారు అరగంట సమయం పడుతోందని పేర్కొన్నారు.

### లోయర్ మానేరు డ్యామ్ ఉన్నా తాగునీటి కష్టాలా?

"తలాపున సముద్రం పెట్టుకొని చేప దూపకు ఏడ్చినట్లు.. పక్కనే లోయర్ మానేరు డ్యామ్ ఉన్నా కరీంనగర్ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు" అని సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ నగరంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో చిరుజల్లులకే నగరంలోని అనేక ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయని అన్నారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, ట్రాఫిక్ తదితర సమస్యలను ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారుల సందడి.. కన్నుల పండువగా జన్మాష్టమి వేడుకలు!



- సరస్వతీ శిశుమందిర్ హైస్కూల్‌లో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**(కరీంనగర్, ఇమ్రాన్ జోహ్రా , ప్రజా తీర్పు) సెప్టెంబర్ 6**

కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ హైస్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులు, చిన్నారుల సందడితో కన్నుల పండువగా సాగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలతో అలరించారు. రంగురంగుల సాంప్రదాయ దుస్తుల్లో చిన్నారుల ముద్దుముద్దు రూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు శ్రీకృష్ణుని లీలలు, జీవిత విశేషాలను ప్రతిబింబించేలా భక్తిగీతాలకు నృత్యాలు, కోలాటాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. వేడుకల్లో ఉట్టి కొట్టే పోటీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పోటీలో పాల్గొని కేరింతలతో సందడి చేశారు. భజనలు, భక్తిగీతాలతో పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. భగవాన్ శ్రీకృష్ణుడి బోధనలు, సత్యమార్గాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ జీవితంలో ఉత్తమ విలువలను పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, కొత్తూరి ముకుందం, కడార్ల సూర్యనారాయణ, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, కోట లక్ష్మారెడ్డి, పులల శ్యామ్, ఎలగందుల శ్రీనివాస్, అప్పిడి వకుళాదేవితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సూపర్ బజార్ పై బడా వ్యాపారుల కన్ను ప్రైవేట్ చేస్తే సహించం విప్లవ కార్మిక సంఘాల డిమాండ్

- సింగరేణి సూపర్ బజార్ ను యాజమాన్యమే నిర్వహించాలి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 6**




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సింగరేణి కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం కోసం ఏర్పాటైన సింగరేణి సూపర్ బజార్లను బడా వ్యాపారస్తుల చేతుల్లో పెట్టే ఆలోచనను విరమించుకోవాలని కార్మికులు, ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. కార్మికుల అవసరాల కోసం ఏర్పాటు చేసిన సూపర్ బజార్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే అసలు లక్ష్యమే,నీరుగారిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దశాబ్దాలుగా సింగరేణి కార్మిక కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందిస్తూ వచ్చిన సూపర్ బజార్ ఒక వ్యాపార సంస్థ మాత్రమే కాదని, అది కార్మిక సంక్షేమ వ్యవస్థలో భాగమని వారు పేర్కొంటున్నారు. గతంలో సూపర్ బజార్ల ద్వారా కార్మికులకు తక్కువ ధరలకు నిత్యావసర సరుకులు, ఇతర వస్తువులు అందించడంతో పాటు క్రెడిట్ సౌకర్యం కూడా ఉండేది.ప్రైవేటు చేతుల్లో పెడితే ప్రయోజనం ఎవరికి?సూపర్ బజార్ ను బడా వ్యాపారస్తులకు అప్పగిస్తే కార్మికుల ప్రయోజనాల కంటే వ్యాపార లాభాలకే ప్రాధాన్యత దక్కే అవకాశం ఉందని కార్మికులు అంటున్నారు. బయట మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే చివరికి భారమయ్యేది సింగరేణి కార్మిక కుటుంబాలపైనే. కార్మికుల చెమటతో నడిచే సింగరేణి సంస్థకు చెందిన సంక్షేమ సదుపాయాన్ని ప్రైవేటు లాభాల కోసం అప్పగించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

**లోపాలు ఉంటే సరిదిద్దాలి.. మూసివేయడం, అప్పగించడం సరి కాదు!**

సూపర్‌బజార్ నిర్వహణలో లోపాలు ఉంటే వాటిని గుర్తించి సరిదిద్దాలని, సిబ్బంది కొరత, సరుకుల సరఫరా, పర్యవేక్షణ వంటి సమస్యలను పరిష్కరించాలని కార్మికులు కోరుతున్నారు. గతంలో సూపర్‌బజార్లలో పర్యవేక్షణ లోపాలు, నిర్వహణ సమస్యలపై ఆరోపణలు వచ్చినట్లు వార్తలు వెలువడ్డాయి.లోపాలను సరిచేయకుండా సూపర్‌బజార్‌ను బడా వ్యాపారస్తులకు అప్పగించడం పరిష్కారం కాదని వారు స్పష్టం చేస్తున్నారు.

**యాజమాన్యమే నడపాలి**

సింగరేణి యాజమాన్యం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి సూపర్ బజార్‌లను,ఆధునీకరించాలని, ఆన్‌లైన్ విక్రయాలు, డిజిటల్ బిల్లింగ్, పారదర్శక స్టాక్ నిర్వహణ, కఠినమైన ఆడిట్ విధానం తీసుకురావాలని కార్మికులు సూచిస్తున్నాము.సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటైన సూపర్‌బజార్‌ను సింగరేణి యాజమాన్యమే కొనసాగించాలి. బడా వ్యాపారస్తులకు అప్పగించే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలి. లేకపోతే కార్మిక సంఘాలు, కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతారని హెచ్చరిస్తున్నాము. కార్యక్రమంలో టీ,మని రామ్ సింగ్,టి ఎన్ టి యు సి (ఎస్ సి ఎల్ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అంబాల మహేందర్ (ఎస్ జి కే ఎస్) సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, ఎం,పోచ మల్లు ( ఏఐఎఫ్ టి యు ) శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, గజ్జె దుర్గయ్య, బెల్లంపల్లి పట్టణ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, మధునయ్య, రాజు,ఏఐఎఫ్టీయూ రీజియన్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఆత్మలింగ మహాగణపతి ఆలయంలో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

- విశేష పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**(వినోద్, ప్రజా తీర్పు, ?మల్కాజిగిరి) సెప్టెంబర్ 06**

మల్కాజిగిరిలోని ప్రముఖ శ్రీ ఆత్మలింగ మహాగణపతి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహం నడుమ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో వికసించింది. ?ఈ దివ్య మహోత్సవానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం మైనంపల్లి స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

**ఆలయాభివృద్ధిపై చర్చ:**

పూజా కార్యక్రమాల అనంతరం మైనంపల్లి ఆలయ కమిటీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆలయ విస్తరణ, వచ్చే భక్తులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులు దేశం యాదగిరి గౌడ్, గుజ్జుల వెంకటేష్, బోడికే మనోహర్, ఎస్.వి. కృష్ణారెడ్డి, గోపాల్, శ్రీనివాస్, ఎన్.వి. రమణలతో పాటు స్థానిక నాయకులు వెంకటేష్ గౌడ్, బి.కే. శ్రీనివాస్, జీడి సంపత్ గౌడ్, గుండా నిరంజన్, జి.ఎన్.వి. సతీష్ కుమార్, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, వినోద్ యాదవ్, సంతోష్ రామ్ దాస్, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు. మల్కాజిగిరి పరిసర ప్రాంతాల నుండి భక్తులు విశేషంగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తజనసందోహంతో కోలాహలంగా మారింది.

## ఢిల్లీలో కుప్పకూలిన పీజీ హాస్టల్ భవనం

**ఐదుగురు మృతి.. శిథిలాల కింద 50 మంది!**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6: దేశ రాజధాని ఢిల్లీలో ఐదు అంతస్తుల పీజీ హాస్టల్ భవనం కుప్పకూలి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని, పలువురు శిథిలాల కింద చిక్కుకొన్నారని తెలిసింది. ఢిల్లీ వర్సిటీకి సమీపంలోని 50 ఏండ్లనాటి ఈ భవనంలో గురుగ్రామ్‌కు చెందిన ఓ వ్యక్తి పీజీ హాస్టల్ నడుపుతున్నాడని, భవనం కుప్పకూలిన సమయంలో దాని లోపల దాదాపు 50 మంది ఉన్నారని, ఇందులో చాలామంది విద్యార్థులేనని ప్రత్యక్ష సాక్షులు చెప్పడంతో..ఘటన తీవ్రతపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది.




## మదీనాగూడలో ప్రణామ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 100 పడకల ప్రత్యేక 'మదర్ & చైల్డ్' ఆసుపత్రి ప్రారంభం.

**శేరిలింగంపల్లి, సెప్టెంబరు 6 (ప్రజాతీర్పు)**

మియపూర్ మదీనాగూడలోని ప్రణామ్ హాస్పిటల్స్ నూతన భవనంలో మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 100 పడకల 'మదర్ ఱ చైల్డ్' ఆసుపత్రిని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పి ఏ సి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్, బీజేపీ నాయకులు రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి నూతన భవనాన్ని ప్రారంభించారు.??ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మీడియాతో మాట్లాడుతూ... డాక్టర్ మనీష్ గారి బృందం అన్ని హంగులతో, 3 అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, 100 పడకల సామర్థ్యంతో ఈ హాస్పిటల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణతో పాటు, ఆసుపత్రి ప్రాంగణాన్ని పూర్తి ఇన్ఫెక్షన్-ఫ్రీగా తీర్చిదిద్దడం ప్రశంసనీయమన్నారు.ప్రణామ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మనీష్ గౌర్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రజ్ఞా శ్రీవాస్తవ మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే తమ వద్ద 150 పడకల మల్టీ-స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉండగా, మహిళలు మరియు చిన్నారులకు మరింత ప్రత్యేకమైన, అత్యున్నత వైద్య సేవలందించేందుకే ఈ నూతన 100 పడకల భవనాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఇందులో అధునాతన ఆపరేషన్ థియేటర్లు, అత్యాధునిక ఐసీయూలు, ఎన్ఐసీయూ, పీఐసీయూ, మెటర్నల్ ఐసీయూలతో పాటు లగ్జరీ సూట్ రూమ్‌లను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దినట్లు తెలిపారు.?సాధారణ ప్రజలకు అందుబాటు ధరల్లో ,సొంత కుటుంబ వైద్యుడిలా ప్రతి కుటుంబానికి ఆత్మీయ భరోసానిచ్చే వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్పొరేట్ భారం లేకుండా ఒక 'ఫ్యామిలీ హాస్పిటల్'గా రోగుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని, భవిష్యత్తులో టైర్-2, టైర్-3 నగరాలకూ తమ నెట్‌వర్క్‌ను విస్తరించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ ప్రసాద్ డాక్టర్ మనోజ్ సి ఓ ఓ గీతా భవాని ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇస్రోను ప్రైవేటీకరించం స్పష్టతనిచ్చిన స్పేస్ ఏజెన్సీ

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రైవేటీకరణపై వస్తున్న ఊహాగానాల్ని ఆ సంస్థ తోసిపుచ్చింది. 'భారత అంతరిక్ష ప్రయోగాల్లో ఇస్రో ప్రాధాన్యత తగ్గించటం, భవిష్యత్తులో సంస్థను ప్రైవేటీకరించటం జరుగదని స్పష్టం చేస్తున్నాం' అని ఇస్రో ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంచాలన్న ప్రభుత్వ ప్రయత్నం, ఇస్రో ప్రాధాన్యతను తగ్గించటం కాదని, సంస్థను ప్రైవేటీకరించటంగా భావించరాదని స్పష్టం చేసింది. ఈ మార్పు వల్ల ఇస్రో సరికొత్త మిషన్లపై దృష్టి సారిస్తుండగా, పరిశ్రమలు అభివృద్ధి చెందిన వ్యవస్థలను విస్తరించడానికి వీలవుతుందని తెలిపింది. అధునాతన అంతరిక్ష పరిశోధన, సాంకేతిక అభివృద్ధి, వ్యూహాత్మక మిషన్లు, అన్వేషణలో ఇస్రో తన పాత్రను కొనసాగిస్తుందని సంస్థ పేర్కొన్నది. లాంచ్ వెహికల్స్, ఉపగ్రహాలు, ఇతర అంతరిక్ష వ్యవస్థల తయారీలో ప్రైవేట్ కంపెనీల పాత్ర పెంచాలన్న కేంద్రం ప్రణాళికలపై ఇస్రో సైంటిస్టులు, ఇతర ఉద్యోగుల్లో ఆందోళనలు మొదలయ్యాయి.

# మట్టి వినాయకుడినే పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం!

- ఆసరా ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపు

**(ఇమ్రాన్ జోహ్రా, ప్రజా తీర్పు కరీంనగర్) సెప్టెంబర్ 6**




"మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ నగర ప్రజలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ (ఆపదలో సహాయానికి రా) ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా ఆసరా ఫౌండేషన్ నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను అభినందించారు. మొక్కలు నాటడం, పచ్చదనం--పరిశుభ్రతపై అవగాహన, ఓటరు అవగాహన, ఆరోగ్య అవగాహన, డ్రగ్స్ దుష్ప్రభావాలపై యువతకు అవగాహన కల్పించడంతో పాటు, ముఖ్యంగా ఆపదలో ఉన్నవారికి రక్తదానం ద్వారా అండగా నిలుస్తున్న సంస్థ సేవలను కొనియాడారు.

**మట్టి వినాయకుడితో పర్యావరణ పరిరక్షణ**

రాబోయే వినాయక చవితిని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆసరా ఫౌండేషన్ రూపొందించిన "మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" వాల్ పోస్టర్‌ను మేయర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. నగర ప్రజలు వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పోలిస్తే మట్టి విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. మట్టి వినాయక విగ్రహాలను ఇంటి వద్దే నీటిలో నిమజ్జనం చేసుకోవచ్చని, అనంతరం మిగిలిన మట్టిని పూల మొక్కలు, ఇతర మొక్కల పెంపకానికి ఉపయోగించుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్. గోపికృష్ణ, సంస్థ సభ్యులు కె. ప్రవీణ్, జి. తిరుపతి, ఎం. రవిచందర్, వి. అద్వైత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆటో డ్రైవర్లకు సంఘీభావంగా...

**ఆటో నడిపిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్...**

**కురవి సెప్టెంబర్ 06 (ప్రజా తీర్పు విలేఖరి)**

కురవి మండలం పెద్ద తండాలో ఆటో డ్రైవర్లు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ దేవత (బొడ్రాయిని) మొక్కి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ కురవి మండలం పెద్దతండాలో ఆటో డ్రైవర్లు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు సత్యవతి రాథోడ్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల సమస్యలను స్వయంగా తెలుసుకున్న సత్యవతి రాథోడ్ వారికి మద్దతుగా స్వయంగా ఆటో నడిపి నిరసనలో పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని ఆమె విమర్శించారు,ఆటో డ్రైవర్ల హామీని అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు.విచ్చేసిన ఆటో కార్మికులకు కిరాయి అందించి వారికి సానుభూతి తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 1000 రోజులు గడిచినా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇక మిగిలింది 800 రోజులు మాత్రమేనని,ఈ సమయంలోనైనా హామీలను ఎప్పుడు నెరవేరుస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు.హామీలను వెంటనే అమలు చేసి ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని సత్యవతి రాథోడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆంగోతు బిందు, శ్రీరామ్ నాయక్, బోడ శ్రీను నాయక్,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,గుగులోతు నరేష్,బాలు నాయక్,ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తాండూర్‌లో యూత్ కాంగ్రెస్ జోష్.. విజయోత్సవానికి భారీగా తరలివచ్చిన శ్రేణులు

**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 6**

తాండూర్: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా తాండూర్ ఐబీ సెంటర్‌లో ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా విజయోత్సవాన్ని నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పట్టెం విష్ణు కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే గడ్డం వినోద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చుతూ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, తాండూర్ సర్పంచ్ సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పాలన కొనసాగిస్తోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.

**పెద్ద సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు**

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రత్నం ప్రదీప్, బెల్లంపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సన్నీ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్ వాల్మీకి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు రోహిత్, హరీష్, ప్రధాన కార్యదర్శులు శివకృష్ణ, ప్రవీణ్, బెల్లంపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్, తాండూర్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరుణ్, ఉపాధ్యక్షుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాదారం--3 సర్పంచ్ రవి, మారిశెట్టి శ్రీనివాస్, మాసాడి తిరుపతి, భూమయ్య, మహేష్, రఫ్ తదితర నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.



## జన్ను ఉప్పలమ్మ 21వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బహుజన నాయకులు

- పూల మాలలు వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, సంగ మహేందర్, ఈదుల కృష్ణ

**నర్సంపేట సెప్టెంబర్ 6 ప్రజాతీర్పు ప్రతినిధి**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం చలపర్తి గ్రామ పంచాయతీ పరిధిలో టి డబ్ల్యు జె ఎఫ్ వరంగల్ జిల్లా ఈసీ మెంబర్, మీడియా మిత్రుడు జన్ను శ్రీనివాస్ మాతృమూర్తి జన్ను ఉప్పలమ్మ 21వ వర్ధంతి తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు తెలంగాణ ఉద్యమకారుడు సంగెం మహేందర్, బహుజన నాయకుడు ఈదుల కృష్ణ పాస్టర్ పరికి రుబెన్, జన్ను ఉప్పలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాకేష్ టీచర్ కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

**నర్సంపేట సెప్టెంబర్ 6 ప్రజా తీర్పు ప్రతినిధి**

దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కీసరి రాకేష్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం లోని శ్రీ విశ్వ భారతి హై స్కూల్ డైరెక్టర్ గా విద్య రంగంలో సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చేస్తున్న కృషికి గుర్తింపుగా హనుమకొండ జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడు రాకేష్ మాట్లాడుతూ నన్ను విద్య రంగంలో చేస్తున్న సేవను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నిక చేసినటువంటి కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు విద్యార్థులకు విద్య రంగంలో మరిన్ని సేవలు చేసేందుకు తన ముందు కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆత్మీయులు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



# జగిత్యాల జిల్లాను షార్ట్ ఫిలిం హబ్ గా మారుస్తాం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 6.**

జగిత్యాల జిల్లాలో యూ ట్యూబ్ షార్ట్ ఫిలిం ల చిత్రీకరణ లో ముందు కెళుతున్న తరుణంలో షార్ట్ ఫిలిం రంగానికి చెందిన దాదాపు 50 మంది కళాకారులు సీనియర్ యూ ట్యూబ్ దర్శకుడు రాజారాం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక ఏ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘటిత మై భవిష్యత్ కార్య చరణకు ఒక్కటైనారు. ఈ సమావేశంలో జగిత్యాల షార్ట్ ఫిలిం ఇండస్ట్రీ గా యూనియన్ ఏర్పాటు చేశారు. త్వరలో షార్ట్ ఫిలిం పండుగ, షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజరాం మోహన్ రెడ్డి కళాశ్రీ గుండేటి రాజు ఎల్మలపల్లి నరేందర్ కుందనగిరి సృజన్ గొల్లపల్లి సంతోష్ గోపాటి నరేందర్ రావు కైలాసపతి బొమ్మెన సిరి సకినాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బోడుప్పల్ ఆర్ బి ఎం హాస్పిటల్లో ఉచిత మెగా వైద్య శిబిరం

- పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు.
- సీజనల్ వ్యాధులు, పౌష్టికాహారం వాటి పోషక విలువలపై ప్రజలకు ప్రత్యేక అవగాహన.

**మేడిపల్లి , సెప్టెంబర్ 06 ( ప్రజాతీర్పు ):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్లో అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల పర్యవేక్షణలో పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందిస్తూ విశేష ప్రజాదరణ పొందిన ఆర్బిఎం హాస్పిటల్లో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సప్పిడి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో రక్త పరీక్షలు, బిపి,ఈసీజీ, మధుమేహ, కాలేయ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అంతేకాకుండా సుమారు 200 మందికి సాధారణ ఆరోగ్య సమస్యలతో పాటు, ఎముకలు ,కీళ్ల సమస్యలు, దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ కారుణ్య, ప్రముఖ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ మమత, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కౌశిక్, ఆర్థోపెడిషన్ డాక్టర్ జగదీష్, దంత వైద్య నిపుణులు డాక్టర్ దినేష్, మొదలైన వైద్యుల పర్యవేక్షణలో 24 గంటలు బోడుప్పల్ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలకు పౌష్టిక ఆహారం ప్రాముఖ్యత, వాటిలోని పోషక విలువలు, సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా కార్యదర్శిగా వెంకటేష్

**జమ్మికుంట సెప్టెంబర్ 06 ప్రజాతీర్పు**



టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామ నేత అకినపల్లి వెంకటేష్ నియమితులయ్యారు. టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు అకినపల్లి వెంకటేష్ కు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ "నన్ను నియమించిన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ కి, నా నియామకానికి సహకరించిన ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ కొరివి అరుణ్ కుమార్ కి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్" కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇల్లందకుంట మండల, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు."నా మీద నమ్మకంతో నాకు ఎస్సీ డిపార్ట్మెంట్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిత్యం కృషి చేస్తాను" అని చెప్పారు.

# నూతన కీసరమండల ఎం ఆర్ పి ఎస్ సంఘం ఎన్నిక

- అధ్యక్షులుగా బక్కని కుమార్ మాదిగ
- కీసర మండల ఎమ్మార్పీఎస్ నూతన కమి టీ ఎన్నిక
- అధ్యక్షుడిగా బక్కని కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కనుకుంట్ల శ్యామ్ మాదిగ

**(వినోద్, ప్రజా తీర్పు, కిసర మేడ్చల్ జిల్లా) సెప్టెంబర్ 06**



ఎమ్మార్పీఎస్ (MRPS) సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలపేతం చేయడమే లక్ష్యంగా కీసర మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ అధ్యక్షతన, మండల ఇంచార్జ్ బుడిగె జగన్ మాదిగ సమన్వయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, జాతీయ నాయకులు కేశపాగ రాంచందర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధన ద్వారా దళితులలో ఏండ్ల తరబడి పేరుకుపోయిన అసమానతలు తొలగిపోతున్నాయని పేర్కొన్నారు. వర్గీకరణ ద్వారా ఇప్పటివరకు అవకాశాలకు దూరంగా ఉన్న మాల, మాదిగ మరియు ఇతర ఉపకులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో సముచిత స్థానం లభిస్తుందని, ఇది సమాజంలో సమానత్వ సాధనకు దోహదపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. సమాజంలో కుల వివక్ష, పేదరికం, అణచివేత కారణంగా పెరిగిపోయిన సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను రూపుమాపేందుకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో భవిష్యత్ ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఇందులో భాగంగానే క్షేత్రస్థాయిలో వీౘూ, మీౘూ మరియు అనుబంధ సంఘాల కమిటీలను పునర్నిర్మిస్తున్నామని చెప్పారు.

**సెప్టెంబర్ 9న వరంగల్ మహాసభకు పిలుపు:**

సెప్టెంబర్ 9న వరంగల్లో నిర్వహించనున్న జాతీయ సదస్సుకు డివిజన్ కమిటీలు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**నూతన మండల కమిటీ వివరాలు:**

మండల అధ్యక్షుడు: బక్కని కుమార్ మాదిగ (ఏకగ్రీవం)
ప్రధాన కార్యదర్శి: కనుకుంట్ల శ్యామ్ మాదిగ
అధికార ప్రతినిధి: మంచాల శ్రీకాంత్ మాదిగ
ఉపాధ్యక్షులు: పారునంది శ్రీకాంత్, సంతోష్ కంచమిది, కుర్రి పరమేష్, తుడుం బాల్ రాజ్
కార్యదర్శి: కట్ట శంకరయ్య సలహాదారులు: శీలం మల్లేష్, జగన్నాథ్, గంగి ఆంజనేయులు, కొమ్ము రవి.

అనంతరం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కీసర మండల కేంద్రాన్ని బేస్ చేసుకుని మంద కృష్ణ మాదిగ నాయకత్వాన్ని బలపరిచి, తిరుగులేని శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఇంచార్జ్ ఎర్రమోని యాదగిరి మాదిగతో పాటు వివిధ గ్రామాల మాదిగ పెద్దలు, నాయకులు, కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలో నిర్మాణం చేసుకుందామని బలోపేతం చేసుకుందామని కీసర మండల కమిటీ నిర్మాణం జిల్లా మాజీ ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ అధ్యక్షతన సమావేశం జరగగా సమావేశాన్ని మండల ఇంచార్జ్ బుడిగె జగన్ మాదిగ సమన్వయం చేసారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగాపాల్గొన్న జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ , జాతీయ నాయకులూ కేశపాగ రాంచందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను సాధించడం ద్వారా దళితులలో ఏండ్ల తరబడి అంతర్గతంగా పేరుకుపోయిన అసమానతలు ఇప్పుడిప్పుడే తొలిగిపోతున్నాయని అన్నారు ఇప్పటివరకు అవకాశాలకు నోచుకోని మాల మాదిగ ఇతర ఎస్సీ ఉపకులాలకు వర్గీకరణ ద్వారా వర్గీకరణ ద్వారా విద్య ఉద్యోగాల్లో అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు ఇది ఎస్సీల్లో సమానత్వ సాధనకు దోహదం చేస్తుందని అన్నారు. అదే విధంగా సమాజంలో కుల వివక్షత వల్ల, పేదరికం వల్ల , అణచివేత వల్ల సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు తీవ్రంగా పెరిగాయని అన్నారు. అందుకోసమే భవిష్యత్ ఉద్యమానికి మంద కృష్ణ మాదిగ శ్రీకారం చుడుతున్నారని అన్నారు. అందుకోసం క్షేత్ర స్థాయిలో వీౘూ మీౘూ మరియు అనుబంధ సంఘాలను నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నాయకులు కార్యకర్తలు సెప్టెంబర్ 9 వరంగల్ లో జరుగు జాతీయ సదస్సుకు డివిజన్ కమిటీలు తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కీసర మండల కమిటీ ప్రకటించడం జరిగింది మండల అద్యక్ష పదవికి ఏకగ్రీవంగా బక్కని కుమార్ మాదిగ ఎన్నికయ్యారు అధికార ప్రతినిధిగా మంచాల శ్రీకాంత్ మాదిగ ఉపాధ్యక్షులుగా పారునంది శ్రీకాంత్ సంతోష్ కంచమిది కుర్రి పరమేష్ తుడుం బాల్ రాజ్ ప్రధానకార్యదర్శిగా కనుకుంట్ల శ్యామ్ మాదిగ కార్యదర్శిగా కట్ట శంకరయ్య సలహాదారులుగా శీలం మల్లేష్ జగన్నాథ్ గంగి ఆంజనేయులు కొమ్ము రవి మరియు వివిధ గ్రామా నాయకులూ కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి మండల కేంద్రంగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వాన్ని బలోపేతం చేసి బలమైన శక్తిగా ఎదగాలని కోరడం జరిగింది.



# బదిలీ పై వెళ్తున్నడి .జి.యం (సివిల్) రవి కుమార్ కు ఘన సన్మానం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 06**

ఇల్లందు :ఏరియాలో డీజీఎం (సివిల్)గా విధులు నిర్వహించి, బదిలీపై రామగుండం--××× ఢ ఏఎల్పీ ఏరియాలో డీజీఎం (సివిల్)గా బాధ్యతలు స్వీకరించనున్న రవికుమార్ ఇల్లందు ఏరియా జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య రవికుమార్ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, రవికుమార్ సింగరేణి సంస్థలో వివిధ హోదాల్లో విశిష్ట సేవలు అందించారని, ముఖ్యంగా సివిల్ విభాగంలో గనులు, కార్యాలయాలు, నివాస సముదాయాలు, రహదారులు, డ్రైనేజీ, భవనాల నిర్మాణం, నిర్వహణ తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తయ్యేలా కృషి చేశారని కొనియాడారు. విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యం, సమన్వయంతో అధికారులు, ఉద్యోగులు, కార్మికుల మన్ననలు పొందారని తెలిపారు. కొత్త బాధ్యతల్లోనూ మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. డీజీఎం (సివిల్) రవికుమార్ మాట్లాడుతూ, ఇల్లందు ఏరియాలో పనిచేసే అవకాశం కల్పించిన యాజమాన్యానికి, తన విధుల నిర్వహణలో సహకరించిన జీఎం, అధికారులు, ఉద్యోగులు, కార్మికులకు కాంట్రాక్టు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందు ఏరియాలో పనిచేసిన అనుభవం తన వృత్తి జీవితంలో ఎంతో విలువైనదని, ఇక్కడి సహచరుల సహకారం, ఆత్మీయతను ఎప్పటికీ మరువలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం రాందాస్, జేకే ఓసీపీ పీఓ జాకీర్ హుస్సేన్, పి.ఓ కే ఓ సి మాధవ రావు, డీజీఎం (ఇడయం) లక్ష్మణమూర్తి, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజీఎం (ఐ.ఇ.డి) ప్రభాకర్, డీజీఎం (ఏరియా వర్క్ షాప్) నాగరాజు నాయక్, జేకే మేనేజర్ పి. పూర్ణచందర్, తదితర అధికారులు, పాల్గొన్నారు



# హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

- చర్లపల్లి, గొడిశెలపేట గ్రామాల్లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణి

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్ 06:**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామంలో వెల్గటూర్ ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ పడిదం నారాయణ, గొడిశెలపేట లో పార్టీ సీనియర్ నాయకులు అల్లె వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రజలకు ప్రభుత్వం బాకీ పడిన బాకీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పడిదం నారాయణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రేవంత్రెడ్డి ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్నా ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు కనిపించలేదన్నారు. హామీలు నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు బాకీ పడిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరును ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాకీ కార్డులు రూపొందించి గడపగడపకూ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వ తీరును ఎండగడతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గొడిశెలపేట లో మెతుకు స్వామి, గంగాధరి శేఖర్, చింతకింది పోచయ్య, చర్లపల్లి లో పడిదం వెంకటేష్, బట్టు రామస్వామి గౌడ్, శేరే శ్రావణ్ కుమార్, పడిదం సత్తయ్య, బండి తిరుపతి, మాదాసు కుమారస్వామి, పడిదం లక్ష్మణ్తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన రూ.12 వేల జీవనభృతిని వెంటనే విడుదల చేయాలి
- ఆటో డ్రైవర్ల సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- డి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

**నర్సంపేట సెప్టెంబర్ 6 ప్రజా తీర్పు ప్రతినిధి**



నవ తెలంగాణ ఆటో యూనియన్ ( బి.ఆర్.టి.యు అనుబంధ) ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మల్లంపల్లి రోడ్డు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ టి యు. జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజులి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి దాదాపు 1000 రోజులు గడిచినా ఒక్క హామీ కూడా అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, ప్రతి ఆటో డ్రైవర్కు సంవత్సరానికి రూ.12 వేల జీవనభృతి అందజేస్తామని, సామాజిక భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే నేటి వరకు ఆ హామీలు అమలుకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో వేలాది మంది యువకులు ఉన్నత విద్య చదివినా సరైన ఉపాధి అవకాశాలు లేక ఫైనాన్స్లపై రుణాలు తీసుకుని ఆటోలు కొనుగోలు చేసి జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. పెరిగిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు, విడిభాగాల ధరలు, ఫైనాన్స్ వాయిదాలు, ఇన్సూరెన్స్ చార్జీలు, ఫిట్నెస్ ఫీజులు వంటి భారాలతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్ల ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందన్నారు. రోజుకు వచ్చే ఆదాయం సగానికి పడిపోవడంతో అనేక కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఈ వెయ్యి రోజుల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా 200 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొంటూ, వారి కుటుంబాలకు వెంటనే రూ.20 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం లేదా ఉపాధి కల్పించాలని కోరారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, డ్రైవర్ల పిల్లలకు ఉచిత విద్య, స్కాలర్షిప్లు అందించాలని, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమాను పెంచాలని, వృద్ధాప్యంలో ఉన్న డ్రైవర్లకు నెలవారీ పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఫైనాన్స్ బకాయిల కారణంగా వాహనాలు సీజ్ కాకుండా ప్రత్యేక రుణ పునర్వ్యవస్థీకరణ పథకం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల హామీలను అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్ల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదని, వారి కుటుంబాల జీవన భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరు లక్ష్మీనారాయణ నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఆంజే పెల్లి రాజు, భగత్ సింగ్ ఆటో యూనియన్ బస్టాండ్ అడ్డ అధ్యక్షుడు ౧ సాయి ,ఉపాధ్యక్షులు గోనెల ప్రేమ్, మెడికల్ కళాశాల అడ్డ అధ్యక్షుడు తోకల కరుణాకర్ ఉపాధ్యక్షులు జ౧ సాగర్, కార్యదర్శి, ఖ దేవేందర్, మల్లంపల్లి అడ్డ అధ్యక్షుడు౹ా బాబు, జిల్లా కోశాధికారి పెండెం వెంకటేశ్వర్లులి, ఆటో డ్రైవర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# కోయగూడెం ఓసీలో ఘనంగా గేట్ మీటింగ్

- పూసపల్లి ఓసీ ప్రారంభానికి చర్యలు -- కేఓసీ పిట్--3కు కూడా అనుమతులు తీసుకువస్తాంలి
- కాంగ్రెస్ పార్టీ -- ఐఎన్టీయూసీ సమిష్టి కృషితో సింగరేణి అభివృద్ధి -- ఎమ్మెల్యే కోరం కనకయ్యలి



**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 06**

టేకులపల్లి : ఆదివారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ ( కే ఓ సి) నందు ఘనంగా గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ కూడా కార్యక్రమానికి విచ్చేశారు. ఈ గేట్ మీటింగ్‌లో ఐఎన్టీయూసీ సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్న , కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం , ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, పూసపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును తీసుకురావడంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ కలిసి కృషి చేశాయని తెలిపారు. పూసపల్లి ఓసీ త్వరలో ప్రారంభం -- ఆపరేటర్లను తిరిగి తీసుకువచ్చేందుకు ప్రయత్నంపూసపల్లి ఓసీ ప్రాజెక్టును త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా కోయగూడెం ఓపెన్ కాస్ట్‌కు సంబంధించిన పిట్--3కు కూడా త్వరలో అవసరమైన అనుమతులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మికులు ఎవరూ అధైర్యపడవద్దని, పూసపల్లి ఓపెన్ కాస్ట్ ప్రారంభమైన వెంటనే ప్రస్తుతం ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్‌పై వెళ్లిన ఆపరేటర్లను తిరిగి ఈ ప్రాంతానికి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. సింగరేణి అభివృద్ధికి కాంగ్రెస్ -- ఐఎన్టీయూసీ కృషిరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం, కాంగ్రెస్ పార్టీ మరియు ఐఎన్టీయూసీ అనుబంధంగా కలిసి పనిచేస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తాడిచర్ల ఓపెన్ కాస్ట్, మణుగూరు ప్రాంతానికి సంబంధించిన ప్రాజెక్టులు రాబోయే కాలంలో మరిన్ని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులను తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడుతూ, మరింత అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ఐఎన్టీయూసీ కృషి చేస్తాయని అన్నారు. గత ప్రభుత్వ విధానాలపై విమర్శలుగతంలో టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కొత్త గనుల ప్రారంభానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని ఎమ్మెల్యే కోరం కనకయ్య విమర్శించారు. పూసపల్లి ఓసీ కేఓసీ పిట్--3 వంటి ప్రాజెక్టులకు సంబంధించిన గత నిర్ణయాలపై కూడా ఆయన విమర్శలు చేశారు. సింగరేణి సంపద, కొత్త గనుల అభివృద్ధి స్థానిక కార్మికుల ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తులో సింగరేణి సంస్థ ప్రయోజనాలను కాపాడే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై త్యాగరాజన్న విమర్శలుఐఎన్టీయూసీ సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్న మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన గనులు ఖనిజాలకు సంబంధించిన విధానాల వల్ల దేశంలోని సహజ వనరులు ప్రైవేట్ రంగ సంస్థలకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. దేశంలో ఉన్న పరిశ్రమలు, ఖనిజ సంపద భూమిలో లభించే సహజ వనరుల పరిరక్షణకు ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రమోషన్ల విషయంలో కార్మికుల సమస్యల పరిష్కారంలో ఐఎన్టీయూసీ యూనియన్ సెక్రటరీ జనరల్, మినిమం వేజ్ కార్పొరేషన్ చైర్మన్ జనక్ ప్రసాద్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. సింగరేణి యాజమాన్యంతో పాటు, గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో నిరంతరం చర్చలు జరుపుతూ, కార్మికుల సమస్యలపై వినతిపత్రాలు అందిస్తూ, కొత్త గనుల ఏర్పాటుకు కృషి చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం పలు కొత్త గనుల ప్రాజెక్టులకు సంబంధించిన ప్రక్రియలు ముందుకు సాగడంలో ఆయన కృషి కూడా ఎంతో ఉందని తెలిపారు. ఇల్లందు పూర్వవైభవానికి కాంగ్రెస్ -- ఐఎన్టీయూసీ కృషిఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఇల్లందు ప్రాంత పూర్వవైభవాన్ని తిరిగి తీసుకురావడంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ యూనియన్ చేస్తున్న కృషిని కొందరు తక్కువ చేసి చూపేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. అయితే వారి అంచనాలను తారుమారు చేస్తూ, గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో చర్చలు జరిపి, ఎమ్మెల్యే కోరం కనకయ్య , యూనియన్ నాయకులు జనక్ ప్రసాద్ ఇతర నాయకుల సమిష్టి కృషితో పూసపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ప్రక్రియ ముందుకు సాగిందని తెలిపారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ యూనియన్ చేసిన కృషిని కార్మికులు వాస్తవాలను తెలుసుకొని అర్థం చేసుకోవాలని కోరారు. రాబోయే కాలంలో కోయగూడెం ఓపెన్ కాస్ట్‌కు సంబంధించిన అంశాలతో పాటు మరిన్ని గనుల అభివృద్ధి, కార్మికులకు రావాల్సిన హక్కులు ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం ఐఎన్టీయూసీ కలిసి ముందుకు సాగుతాయని తెలిపారు. కేవలం ధర్నాలు, రాస్తారోకోలు వినతిపత్రాలు ఇవ్వడం ద్వారా మాత్రమే కార్మికుల సమస్యలు పూర్తిగా పరిష్కారం కావని, అధికార స్థాయిలో నిరంతరం చర్చలు జరిపి, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఫలితాలు సాధించడం కూడా అవసరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ యూనియన్ సమిష్టి కృషితో రాబోయే కాలంలో మరిన్ని గనుల ప్రాజెక్టులు, కార్మికులకు రావాల్సిన హక్కులు మరియు ప్రాంత అభివృద్ధికి సంబంధించిన అంశాలను సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు , కోయగూడెం ఓసీ పిట్ సెక్రటరీ కోసూరి సత్యనారాయణ , కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం , డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహబూబ్ , తోట వెంకటేశ్వరరావు , బ్రాంచ్ సెక్రటరీ రామారావు , చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్ , వర్కుమెన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ పలువురు ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సింగరేణి పరిరక్షణ, కొత్త గనుల సాధన, స్థానికులకు ఉపాధి అవకాశాలు, డిప్యూటేషన్‌పై వెళ్లిన కార్మికులను తిరిగి తీసుకురావడం కార్మికులకు రావాల్సిన హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ -- ఐఎన్టీయూసీ యూనియన్ సమిష్టిగా మరింత బలంగా పోరాడుతుందని తెలిపారు. కోయగూడెం ఓపెన్ కాస్ట్ గేట్ మీటింగ్‌కు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ప్రజల విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 06**

టేకులపల్లి :చుక్కాలబో డు గ్రామ ప్రజలు కోయగూడెం ఓపెన్ క్యాస్ట్‌లోని నీటిని తెల్లవాగు చెరువుకు మళ్లించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ని కోరారు. ప్రజల విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం సింగరేణి జీఎం ఈసం కృష్ణయ్యతో కలిసి కోయగూడెం ఓపెన్ క్యాస్ట్‌ను సందర్శించి, సంబంధిత అధికారులతోమాట్లాడారు. చుక్కాలబోడు ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఓపెన్ క్యాస్ట్‌లోని నీటిని తెల్లవాగు చెరువుకు మళ్లించేలా అధికారులతో చర్యలు చేపట్టారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య కి చుక్కాలబోడు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నర్సంపేటలో ఘనంగా సేవాలాల్ సప్తా -- గోర్ శిక్వాడీ, గోర్ సేన ఆధ్వర్యంలో ఏర్పాట్లు.

**నర్సంపేట 6 సెప్టెంబర్ (ప్రజా తీర్పు న్యూస్ ప్రతి నిధి )**

నర్సంపేట: గోర్ బంజారా సమాజ ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం మరియు జాతి ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా సేవాలాల్ సప్తా కార్యక్రమాన్ని నర్సంపేటలో ఘనంగా నిర్వహించేందుకు గోర్ శిక్వాడీ--గోర్ సేన కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ 13 నుంచి 20, 2026 వరకు ఏడు రోజుల పాటు సేవాలాల్ మహారాజ్ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సేవాలాల్ సప్తా కార్యక్రమానికి సంబంధించిన పాంప్లెట్‌ను ఆవిష్కరించేందుకు విచ్చేసిన గోర్ నాయకులకు గోర్ శిక్వాడీ--గోర్ సేన కమిటీ సభ్యులు హృదయపూర్వక నమస్కారాలు, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి నాయకులు, యువత, మహిళలు, గోర్ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గోర్ (లంబాడీ) ఐక్యతే మన బలం... మన ఐక్యతే మన జాతి ఔన్నత్యానికి బాట పార్టీలకు అతీతంగా గోర్ సమాజం ఒక్కటిగా నిలిచి, సమాజ అభివృద్ధి మరియు భవిష్యత్ తరాల సంక్షేమం కోసం కలిసికట్టుగా ముందుకు సాగాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. గోర్ శిక్వాడీ -- గోర్ సేన కమిటీ సభ్యులు.

## ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట సెప్టెంబరు 6 ప్రజా తీర్పు ప్రతినిధి**



నర్సంపేట మున్సిపాలిటీ 20వ డివిజన్‌కు చెందిన కొండోజు గీతా - చరణ్‌లి దంపతుల నూతన లిఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రారంభించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాలు మరియు పట్టణాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు మరియు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## అందరూ కలిసివెలిసి ఉత్సవాలు జరుపుకోవాలి : జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్

- మండపాలు రోడ్లపై ఏర్పాటు చేయడం వల్ల పౌర సేవలకు అంతరాయం ఏర్పడుతుంది.
- మండపాల ఏర్పాటుకు పోలీస్ అనుమతి తీసుకోవాలి, సమాచారం ఇవ్వాలి.
- సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 6**




గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తీసుకోవాలి, సమాచారం ఇవాలి, రోడ్లపై మండపాలు ఏర్పాటు చేయవద్దు అని ఉత్సవ కమిటీలకు, భక్తులకు, ప్రజలకు ఎస్పి నరసింహ గారు సూచనలు చేశారు. "మీ భద్రత -- మా బాధ్యత పోలీసులతో సహకరించండి.. సురక్షితంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోండి అని కోరారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించే ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. గణేష్ మండపాలను రోడ్లపై ఏర్పాటు చేయవద్దని సూచించారు. రోడ్లపై మండపాలు ఏర్పాటు చేయడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. అత్యవసర సేవలు అందించు వాహనాల రాకపోకలకు కూడా ఆటంకం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటుకు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలి. పోలీసు అనుమతి తీసుకోవడం, సమాచారం ఇవ్వడం ద్వారా మండపాల వద్ద భద్రతా చర్యలను పోలీసులు పర్యవేక్షిస్తారు. అవసరమైన చోట పగలు, రాత్రి పోలీస్ బీట్లు, పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తారు. అలాగే పోలీసుల వద్ద మండపం వివరాలు నమోదు చేయడం ద్వారా ఏర్పాటు చేసిన ప్రతి గణపతి విగ్రహానికి ప్రత్యేక నంబర్ కేటాయిస్తారు. నిమజ్జనం సమయంలో ఏ రోజు నిమజ్జనం చేసుకోవాలి, ఏ మార్గంలో వెళ్లాలి అనే విషయాలపై పోలీసుల నుంచి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తారు అన్నారు. ఉత్సవ కమిటీలు పోలీసులతో సమన్వయం చేసుకుని నిబంధనలను పాటిస్తూ గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎస్పీ కోరారు.



## సీఎం రేవంత్ రెడ్డిపై అసత్య ప్రచారం

**బీఆర్ఎస్ నాయకులపై ఫిర్యాదు చేసిన వైద్యుల అంజన్ కుమార్**

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 06**

తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య, అవమానకర విష ప్రచారాన్ని ఖండిస్తూ, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ఆదివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను అవమానకర రీతిలో మార్ఫింగ్ చేసి "ఓటుకు నోటు" అంటూ ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా కొందరు బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా, బహిరంగంగా దుష్ప్రచారం చేస్తున్నారని అంజన్ కుమార్ ఆరోపించారు. ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రిని అత్యంత నీచంగా ప్రవర్తిస్తూ, ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పరువు నష్టం కలిగించే చర్య మాత్రమే కాకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమర్థవంతమైన పరిపాలనతో వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్కసుతో ఓర్వలేక ఇలాంటి అసత్యపు ప్రచారాలు ఆరోపణలు చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులపై అంజన్ కుమార్ మండిపడ్డారు. ఈ అసత్య ప్రచారాన్ని సృష్టించిన, ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులపై,ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారిపై భారతీయ న్యాయ సంహిత చట్ట ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లేఖ ద్వారా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్జీపిఎస్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మడుపు మోహన్, కార్పొరేటర్ వరాల నరసింగం, నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ నాయకులు షాహిద్ పెంట శేఖర్ మహమ్మద్ ఇమ్రాన్ మహాలక్ష్మి, వసీం ఫహద్ మాజిద్ అలీ నెల్లి నరేష్ అరుణ్ విలాసాగర్ ఆసిఫ్ మహేష్ శ్రీనివాస్ ఇమ్రాన్ ఘని తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో వలస కూలీ మృతి

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) సెప్టెంబర్06:**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని స్టోన్ క్రషర్ లో పనిచేస్తున్న ఓ వలస కూలి విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సైడోర్ జిల్లా గుర్తారా మండలంలోని పటేర్ టోలా గ్రామానికి చెందిన రాహుల్ బైగా( 21) వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్టోన్ క్రషర్ లో పని చేస్తున్నాడు. ఈనెల 5న క్రషర్ లో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలగా, వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, డాక్టర్ పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. మృతిని సోదరుడు చోటు బైగా, తండ్రి లల్లు బైగా ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని రక్త బంధువులకు అప్పగించడం జరిగినదని ఎస్సై ఉదయ్ కుమార్ వెల్లడించారు.

## పారిశుధ్యం పై కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ

**హుస్నాబాద్ సెప్టెంబర్ 07 రవీందర్ ప్రజాతీర్పు**

హుస్నాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయడంతో పాటు, ప్రజల్లో పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ వినూత్నంగా సైకిల్‌పై పర్యటిస్తూ శానిటేషన్ పనులను ఆదివారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పట్టణంలోని వీధుల పరిశుభ్రత, పారిశుధ్య సిబ్బంది పనితీరు, ఇంటింటి చెత్త సేకరణ తదితర అంశాలను స్వయంగా పరిశీలిస్తూ సిబ్బందికి తగిన సూచనలు చేశారు. కాగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 2వ వార్డులో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు కమిషనర్ మల్లికార్జున్ సిద్దిపేట నుండి సైకిల్‌పై హుస్నాబాద్‌కు చేరుకోవడం విశేషంగా నిలిచింది. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేలా చేపట్టిన ఈ సైకిల్ ప్రయాణం ప్రజలకు మంచి సందేశాన్ని అందించింది.



ఈ సందర్భంగా చైర్‌పర్సన్ శ్రీమతి దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి పద్మ, కౌన్సిలర్లు లత, వరప్రసాద్, రమేష్, శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు రమణ, రవీందర్, కొమురయ్య, క్రిష్టస్వామి కమిషనర్‌ను అభినందించారు. శానిటేషన్ పనులను స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్న కమిషనర్ కృషి అభినందనీయమని వారు పేర్కొన్నారు. పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆరోగ్యకరమైన హుస్నాబాద్ నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని వారు కోరారు.



# పారిశుధ్య సమస్య.... పట్టించుకోని అధికారులు

**హుస్నాబాద్ సెప్టెంబర్ 06 రవీందర్ ప్రజాతీర్పు**

హుస్నాబాద్ పట్టణంలోని 19వ వార్డులో మురుగు కాలువ లేకపోవడంతో ఇళ్ల నుంచి వెలువడే అపరిశుభ్రమైన నీరు రోడ్డుపై నిలిచిపోతోంది. దీంతో దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు, ఈగలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. మురుగు నీరు నిల్వ ఉండటంతో పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. రోడ్డుపై మురుగు నిలవడం వల్ల తీవ్రమైన దుర్వాసన వచ్చి దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. దీనిని నివారించాలంటే అధికారులు వెంటనే స్పందించి మురుగు కాలువ నిర్మించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



# కేంద్ర పట్టు మండలి ఆధ్వర్యంలో నా పట్టు నా అభిమానం -2.0

### రైతులకు అవగాహనా శిక్షణ

**( వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట)సెప్టెంబర్ 6**

అనంతగిరి గ్రామంలో కేంద్ర పట్టు మండలి ఆధ్వర్యంలో నా పట్టు నా అభిమానం 2.0 పేరుతో పట్టుగూళ్ళు మల్బరి తోటలపై రైతులకు శిక్షణా అవగాహనా కార్యక్రమం నిర్వహించగా (మైసూర్)కు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ మల్లికార్జున్, మరియు ఆర్ ఎస్ ఆర్ ఎస్ (ములుగు)కు చెందిన డాక్టర్ రాఘవేందర్, మల్బరీ తోటల నిర్వహణ మరియు అభివృద్ధి పద్ధతులు అనే అంశంపై రైతులకు అవగాహనా కల్పించారు,(ఎస్ఓ) జగన్, మండలంలో పట్టు పరిశ్రమ విస్తరణకు తమవంతు మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిప్పరవేణి బాలకిషన్, మాల్బార్ రైతులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

### ఎస్సై ఎన్.రమేష్ గౌడ్

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 6 (ప్రజాతిర్పు)**



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం స్థానిక ఎస్సై ఎన్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎన్ రమేష్ గౌడ్ మండల ప్రజలకు వాహనదారులకు పలు సూచనలు చేశారు.వాహన దారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్ మోటార్ వాహనం నడిపేవారు సీటు బెల్టు ధరించాలని అతివేగం ప్రమాదకరమని మద్యం తాగి వాహనం నడప కూడదని సూచించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలన్నింటినీ కలిగి ఉండాలని డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు.ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ.3 వేలు.. అకౌంట్లో జమ చేయనున్న ఆ ప్రభుత్వం..!

ఈ పథకంలో అత్యంత ముఖ్యమైన అంశం ఆదాయ పరిమితి లేకపోవడం. అంటే, సాధారణ, ఓపెన్ కేటగిరీలలోని కుటుంబాలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పథకం ప్రయోజనాలు ఎల్‌పిజి సిలిండర్ వినియోగదారులకు మాత్రమే కాకుండా, గృహ వినియోగ పైపుల ద్వారా.. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఒక కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని అర్హులైన లబ్ధిదారులకు మూడు ఎల్‌పిజి సిలిండర్ల ఖర్చును భరించేందుకు ఏటా రూ.3,000 అందజేస్తామని ఆయన తెలిపారు. గోవా ప్రభుత్వం "గోవా ఉజ్వల యోజన 2026?కు అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు మూడు గృహ వినియోగ ఎల్‌పిజి సిలిండర్లు లేదా పిఎన్‌జిల ఖర్చుకు సమానమైన రూ.3,000 వార్షిక ఆర్థిక సహాయం అందుతుంది. 2022 గోవా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చేసిన వాగ్దానంలో భాగంగా ఈ పథకం ఉంది. ప్రతి సంవత్సరం మూడు ఎల్‌పిజి సిలిండర్లను ఉచితంగా అందిస్తామని ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చింది.

# అక్షర సేవకు గుర్తింపుగా ఆదికవి నన్నయ జాతీయ

- పురస్కారం అందుకున్న పోతుగంటి వీరాచారి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 6**



ఆంధ్రప్రదేశ్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోని దేవిశెట్టి స్వాములు రాజేశ్వరి (డి.ఎస్.ఆర్) కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం, యం.వి.ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి మరియు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని రెండు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని జాతీయస్థాయిలో ఉత్తమ కవులు, రచయితలు మరియు సాహితీవేత్తలను ఉపాధ్యాయులను గుర్తించి ఒకే వేదికపై జాతీయ పురస్కారాలను యం. వి. ఫౌండేషన్ చైర్మన్ ముప్పారపు లీలా కృష్ణ మోహన్ సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం విజయలక్ష్మి గార్ల చేతుల మీదుగా అందజేశారు. మన సూర్యాపేట పట్టణ వాసి ప్రముఖ కవి,రచయిత, సామాజిక కార్యకర్త పోతుగంటి వీరాచారి ఎంపికవడం గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా యం. వి. రావు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ముప్పవరపు లీలా కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈ సమాజంలో సాహిత్యానికి ప్రాధాన్యత తగ్గుతున్న కాలంలోనూ అక్షరాన్ని ఆయుధంగా చేసుకొని తెలుగు సాహిత్య రంగంలో సృజనాత్మకతను వెలిగించి తన ఆలోచనలకు అక్షర రూపం ఇస్తూ సామాజిక చైతన్యానికి సాహిత్యం ద్వారా తెలుగు భాష తెలుగు వైభవం తెలుగు సంస్కృతి సాంప్రదాయాల అభివృద్ధికి వీరాచారి చేస్తున్న కృషి అభినందనీయమని, వీరు చేస్తున్న సాహిత్య కృషిని ప్రశంసించి ఆదికవి నన్నయ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసామని తెలియజేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి రాష్ట్రాల నుండి మొత్తం 250 పైచిలుకు కవులు హాజరయ్యారని తెలియజేశారు. యం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్, కార్యదర్శుల, సాదనాల వెంకట స్వామి నాయుడు చేతుల మీదుగా గార్ల చేతులమీదుగా పోతుగంటి వీరాచారికి ఆదికవి నన్నయ జాతీయ ప్రతిభా పురస్కారాన్ని గౌరవప్రదంగా ప్రధానం చేస్తూ, జ్ఞాపిక, శాలువా, పూలదండతో ఘనంగా సత్కరించారు. పలువురు సాహితీవేత్తలు, కవులు,కళాకారులు వీరాచారికి అభినందనలు తెలియజేశారు.



# మీరు ఇంట్లో ఎంత నగదు ఉంచుకోవాలి? అవసరమైన దానికంటే ఎక్కువ ఉంచుకుంటే నష్టమే..!

దూర గ్రామాలకు ప్రయాణించేటప్పుడు ఇంట్లో వృద్ధులు లేదా తీవ్ర అనారోగ్యంతో ఉన్న రోగులు ఉన్నప్పుడు, లేదా ప్రకృతి వైపరీత్యాల వంటి పరిస్థితులలో తాత్కాలికంగా కొంచెం అదనపు నగదును ఉంచుకోవడం మంచిది. పరిస్థితి చక్కబడిన తర్వాత ఆ అదనపు డబ్బును బ్యాంకులో జమ చేయడం మీ ఆర్థిక ఆరోగ్యానికి మంచిది.. నేటి డిజిటల్ యుగంలో యూపీఐ, నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డుల వాడకం పెరిగింది. అయినప్పటికీ, ఏదైనా అత్యవసర పరిస్థితిలో తక్షణమే వాడుకోవడానికి వీలుగా చాలా మంది ఇంట్లో కొంత నగదు ఉంచుకోవడం తప్పనిసరిగ్గా మారింది. అయితే, ఇంట్లో ఎంత నగదు ఉంచుకోవాలి అనే ప్రశ్న చాలా మందికి ఎదురవుతుంది. మీరు ఇంట్లో చాలా తక్కువ డబ్బు ఉంచుకుంటే, ఇంటర్నెట్ సర్వర్ అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు లేదా ఏటీఎంలు పనిచేయనప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటారు. మీరు ఇంట్లో లక్షల రూపాయలు ఉంచుకుంటే, దొంగతనం భయం ఉండటమే కాకుండా, ద్రవ్యోల్బణం కారణంగా ఆ డబ్బు విలువ కూడా తగ్గిపోతుంది. మరి దీనికి సరైన లెక్క ఏమిటి? ఇంట్లో ఎంత నగదు ఉంచుకోవాలో ఎలా నిర్ణయించుకోవాలి? ఇంట్లో ఎంత డబ్బు ఉంచుకోవాలనే విషయంలో అన్ని కుటుంబాలకు ఒకే నియమం వర్తించదు. పట్టణ ప్రాంతాలు: నగరాల్లో నివసించే ప్రజలు ఎక్కువ నగదు వెంట ఉంచుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఏటీఎంలు, ఆన్‌లైన్ డెలివరీ, డిజిటల్ చెల్లింపు వ్యవస్థలు సులభంగా అందుబాటులో ఉంటాయి. గ్రామీణ ప్రాంతాలు: గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులు, ఏటీఎం సౌకర్యాలు దూరంగా ఉండవచ్చు. అటువంటి ప్రదేశాలలో కొంచెం అదనపు నగదును వెంట ఉంచుకోవడం చాలా అవసరం. ఒక కుటుంబం 3 నుండి 7 రోజుల అత్యవసర కిరాణా సామాగ్రి, పాలు, స్థానిక రవాణా, వైద్య అత్యవసర పరిస్థితులకు సరిపడా నగదును ఇంట్లో ఉంచుకోవడం తప్పనిసరి. దీనిని కేవలం 'చిన్న అత్యవసర ఖర్చుల నిధి'గా మాత్రమే పరిగణించాలి. అంతేగానీ ఇంటి అల్మారాలో రెండవ బ్యాంకు ఖాతాలాగా ఉపయోగించకూడదు.

**ఇంట్లో పెద్ద మొత్తంలో అత్యవసర నిధిని ఉంచుకోవద్దు:**

ఉద్యోగం కోల్పోవడం, తీవ్రమైన అనారోగ్యం వంటి పెద్ద ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కోవడానికి ప్రతిఒక్కరికీ 'అత్యవసర నిధి' ఉండటం చాలా అవసరం. సెబీ నిబంధనల ప్రకారం, దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టే ముందు ప్రతి ఒక్కరూ 3 నుండి 6 నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని కలిగి ఉండాలి. అయితే ఈ పెద్ద మొత్తాన్ని ఇంట్లో లాకర్‌లో లేదా అల్మారాలో నగదు రూపంలో ఉంచకూడదు. దానికి బదులుగా అవసరమైనప్పుడు తక్షణమే విత్‌డ్రా చేసుకోగలిగేలా దానిని లిక్విడ్ ఫండ్స్‌లో లేదా బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో (ఖీణ/పొదుపు ఖాతా) ఉంచాలి. ఇలా చేయడం వల్ల డబ్బు సురక్షితంగా ఉండటమే కాకుండా, వడ్డీ కూడా లభిస్తుంది.




# పనిచేసేవారికే ప్రమోషన్ ఎందుకు రావడం లేదు? కార్పొరేట్ ఉద్యోగులు తెలుసుకోవాల్సిన నిజాలు!

కొందరు ఉద్యోగులు ఎంతో కష్టపడి పనిచేస్తారు. మేనేజర్లు, ఇన్‌చార్జీలు కూడా.. వారి పనితీరుపై సంతృప్తి, నమ్మకంతో ఉంటారు. కానీ, ఇంక్రిమెంట్లు, ప్రమోషన్ల విషయానికి వచ్చేసరికి.. పనిచేసే వారికే మొండిచేయి చూపుతారు. నిజానికి, కార్పొరేట్ రంగంలో కష్టపడి పని చేయడం, సంస్థ పట్ల విధేయత చూపడం మాత్రమే సరిపోదని నిపుణులు అంటున్నారు. కెరీర్‌లో ముందుకు సాగాలంటే.. ఈ వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకోవాలనీ, వ్యూహాత్మక అడుగులు వేయాలని సలహా ఇస్తున్నారు.

**మీ కంపెనీ.. మీ ఇల్లు కాదు.**

మీ తోటి ఉద్యోగులు.. మీ కుటుంబం కాదు. అందుకే.. మాతృసంస్థ అనో, ఏదైనా సెంటిమెంట్‌తోనో ఏండ్ల తరబడి ఒకే సంస్థలో పనిచేయడం మంచిదికాదు. సంస్థ పట్ల మీరు చూపించే విధేయతకు కూడా పెద్దగా విలువ ఉండదు. ఒక అంచనా ప్రకారం.. తరచుగా సంస్థలు మారే ఉద్యోగులు 30–50 శాతం వరకు అధిక జీతం అందు కుంటారు. అదే.. ఏండ్ల తరబడి ఒకే సంస్థలో విధేయంగా ఉండే వారికి కేవలం 3 శాతం పెంపు మాత్రమే దక్కుతుందట. ఆఫీస్‌లో మీ మేనేజర్, మీ హెచ్‌వోడీలు.. ఎప్పటికీ మీకు మెంటార్ కాలేరు. తమ గురించి ఆలోచించినంతగా.. వారు మీ గురించి ఆలోచించలేరు. మీ కెరీర్‌కు మద్దతుదారుగా నిలవలేరు. అందుకే.. మీ ఎదుగుదల కోసం మీరే పోరాడాలి. కష్టపడి పనిచేస్తే జీతం పెరుగుతుందనీ, ప్రమోషన్ దక్కుతుందనీ చాలామంది అనుకుంటారు. కానీ, కార్పొరేట్ ప్రపంచంలో అది ఏమాత్రం నిజం కాదు. ఉద్యోగి చేసే కష్టం సరైన వ్యక్తుల దృష్టికి వెళ్లకపోతే.. ఆ కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. పనితనం కాదు.. కేవలం గుర్తింపు మాత్రమే ప్రమోషన్ తెచ్చిపెడుతుంది. కాబట్టి, కెరీర్‌లో పైకి ఎదగాలనుకుంటే.. కేవలం పనిలో నైపుణ్యం ఉంటే సరిపోదు. ఆ కష్టాన్ని నిర్ణేతలకు తెలిసేలా చేయాలి. ప్రతి ఉద్యోగానికీ ప్రత్యామ్నాయం ఉంటుంది. కంపెనీలు కూడా అదే దృష్టితో ప్రణాళికలు వేస్తాయి. కానీ, భర్తీ చేయలేనిది ఒక్కటే.. అదే మీకున్న మంచిపేరు. అందుకే, ఎంతపెద్ద సంస్థలో పనిచేస్తున్నా.. మీకంటూ సొంత 'పర్సనల్ బ్రాండ్'ను నిర్మించుకోవాలి. మీ ఉద్యోగ హోదాకు అతీతంగా ఉండే గుర్తింపును సంపాదించుకోవాలి. ఎందుకంటే.. కంపెనీ మిమ్మల్ని తొలగిస్తే.. మీ దగ్గర మిగిలేది అది ఒక్కటే! మీరు నిర్మించుకునే ఆ గుర్తింపే.. మీకు మరో గొప్ప అవకాశాన్ని తెచ్చిపెడుతుంది. పేరున్న పెద్దపెద్ద కంపెనీలు మొదలుకొని చిన్నచిన్న అంకుర సంస్థల వరకూ.. ఆఫీస్ పాలిటిక్స్ ఉండి తీరుతాయి. ప్రమోషన్స్, ఇంక్రిమెంట్లు, పెద్ద ప్రాజెక్టులు అప్పగించడం లాంటి అనేక విషయాల్లో ఈ పాలిటిక్స్ కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే, ఆఫీస్ పాలిటిక్స్‌కు దూరంగా ఉండటం అంటే.. మీ భవిష్యత్ నిర్ణయాలు వేరేవాళ్లు తీసుకునేలా మీరే ప్రోత్సహిస్తున్నట్లు. కాబట్టి, ఆఫీస్‌లో మరీ అమాయకంగా ఉండకండి.

# రుణం తీసుకున్న వ్యక్తి ఎగ్గొడితే. హామీ సంతకం పెట్టిన వ్యక్తి చెల్లించాల్సిందేనా..? బ్యాంక్ రూల్స్ ఇవే..

బ్యాంక్ లోన్ తీసుకునేముందు ఎవరితో అయినా హామీ సంతకం పెట్టించాల్సి ఉంటుంది. అయితే హామీ సంతకం పెట్టేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనేది చాలామందికి అవగాహన ఉండదు. దీంతో ఖచ్చితంగా నిబంధనల గురించి తెలుసుకోవాలి. లేకపోతే ఇబ్బందుల్లో పడాల్సి ఉంటుంది. హామీ దారుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే.. తమ ఆర్థిక అవసరాల కోసం బ్యాంకుల నుంచి రుణం తీసుకోవడం కొంతమందికి తప్పనిసరి అవుతుంది. రుణం కోసం తమ ఆస్తులు తాకట్టు పెట్టడంతో పాటు హామీదారుడి సంతకాలు పెట్టించాల్సి ఉంటుంది. హామీ సంతకం పెట్టడానికి చాలామంది ముందుకు రారు. ఎందుకంటే రుణం తీసుకున్న వ్యక్తి తిరిగి చెల్లించకపోతే ఆ బాధ్యత తమ మీద ఉంటుందనే ఉద్దేశంతో హామీ సంతకం పెట్టడానికి జంకుతుంటారు. దీంతో పాటు క్రెడిట్ స్కోర్ కూడా దెబ్బతింటుందని భయపడుతుంటారు. రుణగ్రహీత చెల్లించకపోతే హామీదారుడి సిబిల్ స్కోర్‌పై ప్రభావం ఉంటుందా..? హామీదారుడు తిరిగి చెల్లించాల్సి ఉంటుందా..? హామీ సంతకం పెట్టేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

రుణం తీసుకున్న వ్యక్తి సకాలంలో తిరిగి చెల్లించకపోతే హామీదారుడిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. హామీదారుడు అంటే కేవలం ఒక కాగితంపై సంతకం చేయడమని, తమకు ఎలాంటి ఇబ్బంది ఉండదని చాలామంది అనుకుంటారు. కానీ అది పూర్తిగా తప్పు. రుణగ్రహీత తిరిగి చెల్లించని పక్షంలో మీపై కూడా బాధ్యత పడుతుంది. ఇలాంటి సమక్షంలో మీ క్రెడిట్ ప్రొఫైల్‌పై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. దీని వల్ల భవిష్యత్తులో మీకు రుణాలు వచ్చే అవకాశం ఉండదు. అలాగే భారతీయ కాంట్రాక్టు చట్టంలోని సెక్షన్ 128 ప్రకారం.. బ్యాంకులు హామీదారుని నుండి కూడా డబ్బులు వసూలు చేయవచ్చు. మొత్తంతో పాటు వడ్డీ, ఇతర ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో హామీదారుగా మారే ముందు నిబంధనల గురించి తెలుసుకోండి. వడ్డీ, జరిమానా, ఇతర ఖర్చులు లాంటివి మీరు చెల్లించాల్సి ఉంటుందా.. లేదా అనేది తనిఖీ చేసుకోండి. హామీదారుడు భవిష్యత్తులో హోమ్, కారు లేదా పర్సనల్ లోన్ తీసుకోవాలని చూస్తుంటే.. తీవ్ర ప్రభావం చూపవచ్చు. మీ ఆదాయం, ప్రస్తుత బాధ్యతలు, క్రెడిట్ హిస్టరీ, సంభావ్య ఆర్థిక బాధ్యతల ఆధారంగా బ్యాంకు నిర్ణయం తీసుకుంటుంది. దీంతో మీరు ఎవరికైన రుణానికి హామీ ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. హామీ ఇచ్చే ముందు, మొత్తం రుణ మొత్తం, వడ్డీ రేటు, కాలపరిమితి, జువీ× గురించి మీకు పూర్తిగా అర్థమయ్యేలా తెలుసుకోవడం ముఖ్యం. అలాగే ఆ ??హామీ పరిమిత బాధ్యత కోసమా లేక పూర్తి బాధ్యత కోసమా అనేది నిర్ధారించుకోండి. రుణగ్రహీత ఆదాయం, క్రెడిట్ చరిత్ర, ప్రస్తుత జువీ× భారాన్ని కూడా తనిఖీ చేయడం ముఖ్యం. పత్రాలను చదవకుండానే ఎవరైనా మిమ్మల్ని వెంటనే హామీదారుగా ఉండమని అడిగితే.. దానిని ఒక హెచ్చరిక సంకేతంగా పరిగణించండి. అవసరమైతే మీరే తిరిగి చెల్లించలేని రుణానికి హామీ ఇవ్వకుండా ఉండటమే ఉత్తమం.



# చైనాలో చరిత్ర

**సాత్విక్-చిరాగ్‌దే చైనా మాస్టర్స్ డబుల్స్ టైటిల్**
**ఈ ఘనత సాధించిన భారత జోడీగా రికార్డు**
**సీజన్‌లో రెండో సూపర్ 750 ట్రోఫీ సొంతం**




భారత బ్యాడ్మింటన్ 'డబుల్లెట్స్' సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి మరో అరుదైన ఘనత అందుకున్నారు. మన దేశ డబుల్స్ షట్లర్లకు అందని ద్రాక్షగా ఉన్న బీడబ్ల్యూఎఫ్ చైనా మాస్టర్స్ సూపర్ 750 టోర్నమెంట్‌లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. మెగా టోర్నీ డబుల్స్ టైటిల్ సొంతం చేసుకొని ఈ ఘనత సాధించిన భారత తొలి జోడీగా రికార్డు సృష్టించారు. ఆదివారం హోరాహోరీగా సాగిన తుదిపోరులో ప్రపంచ 5వ ర్యాంక్ ద్వయం సాత్విక్ -- చిరాగ్ 11-21, 21-13, 21-17తో చైనాకు చెందిన హే జి టింగ్-రెన్ జియాంగ్ యుపై అద్భుత విజయం సాధించింది. గంటా 10 నిమిషాల పాటు సాగిన పోరులో తొలి గేమ్ కోల్పోయినప్పటికీ అద్భుతంగా పుంజుకొని గెలిచింది. 2023, 2025లోనూ ఫైనల్ చేరినా అందుకోలేకపోయిన చైనా టైటిల్‌ను మూడో ప్రయత్నంలో సగర్వంగా ఒడిసిపట్టుకుంది. ఈ విజయంతో చైనా జంటపై తమ ముఖాముఖి రికార్డును 3-0కు పెంచుకుంది.

### హోరాహోరీలో పైచేయి

ఫైనల్లో సాత్విక్-చిరాగ్‌కు మంచి ఆరంభం లభించలేదు. సొంతగడ్డపై అభిమానుల మద్దతుతో బరిలోకి దిగిన చైనా జోడీ టింగ్-జియాంగ్ పవర్‌ఫుల్ స్మాష్‌లతో చెలరేగి 5-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. భారత ద్వయం పుంజుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, చైనా షట్లర్లు నెట్ వద్ద ఆధిపత్యం ప్రదర్శిస్తూ తొలి విరామానికి 11-5తో నిలిచారు. అదే జోరును కొనసాగిస్తూ 18 నిమిషాల్లో తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నారు. ఫస్ట్ గేమ్‌లో ఓడినా సాత్విక్-చిరాగ్ ఆత్మవిశ్వాసం కోల్పోలేదు. రెండో గేమ్‌లో వ్యూహాత్మకంగా ఆడి పుంజుకున్నారు. ఆరంభంలో 2-0తో వెనుకబడినా వెంటనే 3-3 వద్ద స్కోరు సమం చేశారు. ఆ తర్వాత చిరాగ్ పవర్‌ఫుల్ స్మాష్‌లతో విజృంభించి విరామ సమయానికి 11-7తో ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. బ్రేక్ తర్వాత భారత ద్వయం మరింత దూకుడు పెంచి వరుస పాయింట్లు అందుకుంటూ మ్యాచ్‌ను మూడో గేమ్‌కు తీసుకెళ్లింది. నిర్ణయాత్మక గేమ్ ఉత్కంఠగా సాగింది. చైనా జంట 4-0తో ఆరంభించినా సాత్విక్-చిరాగ్ తగ్గేదేలే అంటూ పోరాడి 7-7తో స్కోరు సమం చేశారు. ఆ తర్వాత 11-9తో విరామానికి వెళ్లి, అనంతరం 15-12తో ముందంజలో నిలిచారు. కానీ, చైనా జోడీ పట్టువదల్లేదు. మళ్లీ పుంజుకుని 16-16, 17-17తో ఉత్కంఠన పతాక స్థాయికి తీసుకెళ్లింది. అయితే ఒత్తిడి క్షణాల్లో ఏకాగ్రతకోల్పోకుండా పట్టుదల ప్రదర్శించిన భారత ద్వయం వరుసగా నాలుగు పాయింట్లు సాధించి గేమ్‌తో పాటు టైటిల్‌ను సొంతం చేసుకుంది. గాయం నుంచి కోలుకుని తిరిగొచ్చిన ప్రతిసారీ ఈ టోర్నీ మాకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. గతంలో చేజారిన ఈ టైటిల్‌ను ఎట్టకేలకు గెలవడం చాలా ప్రత్యేకం. ఈ సారి పక్కా ప్రణాళికతో బరిలోకి దిగి ఫలితం రాబట్టాం. ఈ సీజన్‌లో ఇది మాకు రెండో టైటిల్. ఆసియా గేమ్స్‌కు ముందు వచ్చిన ఈ విజయం మాకు కొండంత ఉత్సాహాన్నిచ్చింది. మేము సరైన దిశలోనే శ్రమిస్తున్నామని నిరూపితమైంది. భారత్‌కు తిరిగొచ్చాక 10 రోజులు ప్రాక్టీస్ చేసి ఆసియా గేమ్స్‌లో గోల్డ్ మెడల్ నిలబెట్టుకోవడానికి కృషి చేస్తాం. సాత్విక్-చిరాగ్

# ఇషాన్ సెంచరీ.. ఈస్ట్ జోన్ 385/4



కెప్టెన్ ఇషాన్ కిషన్ (135 బంతుల్లో 14 ఫోర్లు, 1 సిక్స్‌తో 111 బ్యాటింగ్) అజేయ శతకంతో కదం తొక్కడంతో దులీప్ ట్రోఫీ ఫైనల్ పోరులో ఈస్ట్ జోన్ తొలి రోజే భారీ స్కోరు సాధించి పట్టు బిగించింది. ఆదివారం మొదలైన ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ కెప్టెన్సీలోని సౌత్ జోన్ పేలవ బౌలింగ్‌ను ఆసరాగా చేసుకున్న ఈస్ట్ జోన్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టానికి 385 పరుగులు చేసింది. శిఖర్ మోహన్ (85), అభిమన్యు ఈశ్వరన్ (72), కుమార్ కుశాగ్ర (63 బ్యాటింగ్), వైభవ్ సూర్యవంశీ (37 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 44) కూడా రాణించారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఈస్ట్ జోన్‌కు ఓపెనర్లు అభిమన్యు, సూర్యవంశీ తొలి వికెట్‌కు 14 ఓవర్లలోనే వంద పరుగులు జోడించి అద్భుత ఆరంభం అందించారు. ఉన్నంతసేపు మంచి షాట్లతో ఆకట్టుకున్న యంగ్ సెన్సేషన్ తన ఆట చూసేందుకు వచ్చిన ఫ్యాన్స్‌ను ఖుషీ చేశాడు. మరోవైపు సౌత్ బౌలర్లలో హైదరాబాదీ సీవీ మిలింద్ (2/56) ఒక్కడే రెండు వికెట్లతో రాణించగా మిగతా వాళ్లు నిరాశపరిచాడు. మరో హైదరాబాదీ మహ్మద్ సిరాజ్ (0/96) భారీగా పరుగులు ఇచ్చుకున్నాడు. కాగా, ఈస్ట్ జోన్‌కు ఆడుతున్న వెటరన్ పేసర్ మహ్మద్ షమీ, సౌత్ జోన్ బౌలర్ శ్రేయస్ గోపాల్ ఈ పోరుతో 100 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల మైలురాయిని అందుకున్నారు.

### తిలక్ ఇ సూర్యవంశీ

తొలి సెషన్‌లో ఈస్ట్ జోన్ వైస్ కెప్టెన్ సూర్యవంశీ, సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ మధ్య నడిచిన ఆన్-ఫీల్డ్ డ్రామా తీవ్ర ఆసక్తి రేపింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే సిరాజ్ బౌలింగ్‌లో సిక్స్, ఫోర్‌తో విరుచుకుపడ్డ సూర్యవంశీ దృష్టి మళ్లించేందుకు తిలక్ స్లెడ్జింగ్, మైండ్‌గేమ్ ప్రారంభించాడు. క్రీజులో ఉన్న సూర్యవంశీని ఉద్దేశించి 'క్యా యార్ యే వైస్ కెప్టెన్' (ఏంటయ్య ఈ వైస్ కెప్టెన్) అంటూ వ్యంగ్యంగా చేసిన వ్యాఖ్యలు స్టంప్ మైక్‌లో రికార్డయ్యాయి. కొద్దిసేపటికే సూర్యవంశీ..మిలింద్ బౌలింగ్‌లో పుల్ షాట్ ఆడి క్యాచ్ ఔటయ్యాడు.



# భారత్.. 20 ఏండ్ల తర్వాత

భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు 20 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఏఎఫ్‌సీ అండర్-20 ఆసియా కప్ టోర్నీకి అర్హత సాధించింది. క్వాలిఫయర్స్ ఈవెంట్ గ్రూప్-బీలో రెండో స్థానం దక్కించుకొని మెయిన్ టోర్నీ బెర్తు సొంతం చేసుకుంది. ఆదివారం జరిగిన ఆఖరి పోరులో భారత్ 3-0తో బంగ్లాదేశ్‌పై ఘనవిజయం సాధించింది. డ్యానీ మైతే (25వ నిమిషంలో), విశాల్ యాదవ్ (60వ ని), మహమ్మద్ అర్బాష్ (79వ ని) తలో గోల్‌తో జట్టును గెలిపించారు. భారత్ మూడు మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లు అందుకుంది. మరో మ్యాచ్‌లో ఆతిథ్య ఉజ్బెకిస్థాన్ 2-0తో సిరియాను ఓడించింది. ఫలితంగా గ్రూప్-బీలో రెండో స్థానంలో నిలిచిన భారత కుర్రాళ్లు ముందంజ వేశారు. భారత్ చివరగా 2006లో ప్రధాన టోర్నీలో ఆడింది.

# క్వార్టర్స్‌కు సబలెంకా



వరల్డ్ నంబర్ వన్ టెన్నిస్ ప్లేయర్ సబలెంకా యూఎస్ ఓపెన్ హ్యాట్రిక్ టైటిల్ వేటలో మరింత ముందంజ వేసింది. మెగా టోర్నీలో క్వార్టర్ ఫైనల్ చేరుకుంది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో టాప్ సీడ్ సబలెంకా (బెలారస్) 6-4, 6-3 తో అమెరికా ప్లేయర్ టౌన్‌సెండ్ పై వరుస సెట్లలో విజయం సాధించింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ ప్రిక్వార్టర్స్‌లో అడుగు పెట్టాడు. తొలి రెండు రౌండ్లలో ఐదు సెట్ల సుదీర్ఘ పోరాటాలు చేసిన జ్వెరెవ్ (జర్మనీ)మూడో రౌండ్‌లో 6-2, 7-6 (7/2), 6-2తో చిలీ ప్లేయర్‌లో 25వ సీడ్ తబిలోను వరుస సెట్లలో చిత్తు చేశాడు. కానీ, తొమ్మిదో టేలర్ ఫ్రిట్జ్ పోరాటం మూడో రౌండ్‌లోనే ముగిసింది. 24వ సీడ్ ఫ్రాన్సిస్కో సెరుండోలో (అర్జెంటీనా) 3-6, 4-6, 6-3, 6-4, 6-4తో ఫ్రిట్జ్‌పై సంచలన విజయం సాధించాడు. ఐదో సీడ్ కోబోలి 7-6 (7/4), 3-6, 0-6, 3-6తో 28వ సీడ్ అలెగ్జాండర్ బ్లాక్స్ చేతిలో ఓడిపోయాడు. మహిళల సింగిల్స్ మూడో రౌండ్‌లో రెండో సీడ్ రిబకినా (కజకిస్థాన్) 7-6 (8/6), 6-3తో యులియా (ఉక్రెయిన్)ను ఓడించగా.. నాలుగో సీడ్ గాఫ్ (అమెరికా) 6-3, 6-4తో క్రిస్టినా బుక్సా (స్పెయిన్)ను చిత్తు చేసి వరుసగా వరుసగా ఐదో ఏడాది యూఎస్ ఓపెన్‌లో ప్రిక్వార్టర్స్‌లో అడుగు పెట్టింది. ఐదో సీడ్ మిరా ఆండ్రీవా (రష్యా) 6-2, 7-6 (7/5)తో నికోలా బార్టుంకోవాను ఓడించగా, పోలాండ్ స్టార్ స్వైటెక్ 7-6 (7/3), 7-6 (7/3) తో 25వ సీడ్ మారియా బౌజ్కోవాపై ఉత్కంఠ విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో అమెరికా యంగ్ సెన్సేషన్ ఇవా జోవిచ్ 7-5, 3-6, 7-5తో ఫిలిప్పీన్స్ స్టార్ అలెక్స్ ఇయాలాపై గెలిచింది. 13వ సీడ్ ఒసాకా కూడా ముందంజ వేయగా.. పదో సీడ్ అమాండా అనిసిమోవా 2-6, 5-7తో 24వ సీడ్ అనస్తాసియా పొటపోవా (ఆస్ట్రియా) చేతిలో ఓడింది.




# 'ఇరుముడి' నుంచి 'కార్తీకమాసం' వీడియో సాంగ్ విడుదల!

మాస్ మహారాజా రవితేజ హీరోగా, శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇరుముడి' నుంచి మరో క్రేజీ పాట విడుదలైంది. ఇప్పటికే "మల్లెపూల పల్లకి" వీడియో సాంగ్‌ను విడుదల చేసిన మేకర్స్ తాజాగా మరో పాటను వదిలారు. అయ్యప్ప స్వామి భక్తి దీక్ష విశిష్టతను, ఆధ్యాత్మిక పరివర్తనను అత్యంత హృద్యంగా ఆవిష్కరిస్తూ రూపొందించిన 'కార్తీకమాసం..' అంటూ సాగే పూర్తి వీడియో గీతాన్ని చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పాట సోషల్ మీడియాలో ఆధ్యాత్మిక ప్రియులను, ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో రవితేజ పాత్రలో వచ్చే భావోద్వేగాలు, జీవితంలో అలవాటైన చెడు వ్యసనాలను పూర్తిగా మానుకొని, కఠినమైన అయ్యప్ప దీక్షను భక్తిశ్రద్ధలతో ఎలా కొనసాగించారనే పట్టుదలను ఈ పాటలో దర్శకుడు చాలా చక్కగా చూపించారు. ఒక వ్యక్తి తన అంతరాత్మతో పోరాడుతూ ఆధ్యాత్మిక మార్గం వైపు అడుగులు వేసే ప్రయాణానికి ఈ పాట అద్దం పడుతోంది. సినిమాలోని కథాబలానికి ఈ గీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుందని తాజా వీడియో చూస్తే స్పష్టమవుతోంది. సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్ అందించిన బాణీలు ఈ పాటకు ప్రాణం పోశాయి. హృదయానికి హత్తుకునేలా ఉన్న ట్యూన్స్‌తో పాటు, ఈ పాటకు స్వయంగా దర్శకుడు శివ నిర్వాణ అందించిన సాహిత్యం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తి భావాలతో పాటు జీవిత సత్యాలను ప్రతిబింబించేలా ఉన్న ఈ పదాలు శ్రోతలను మంత్రముగ్ధులను చేస్తున్నాయి.

# అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది



గత ఏడాది 'ఓజీ' చిత్రంతో తెలుగులో మంచి విజయాన్ని దక్కించుకుంది తమిళ సొగసరి ప్రియాంక మోహన్. తాజాగా ఈ భామ తమిళంలో మరో బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. శింబు 'అరసన్' చిత్రంలో ఆమె కథానాయికగా ఎంపికైంది. ఈ విషయాన్ని ఓ అవార్డు వేడుకలో వెల్లడించింది ప్రియాంక మోహన్. వెట్రిమారన్ ఈ చిత్రానికి దర్శకుడు. ఉత్తర చెన్నై నేపథ్యంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అవకాశం రావడం పట్ల ప్రియాంక మోహన్ ఆనందం వ్యక్తం చేసింది. 'వెట్రిమారన్ మేకింగ్ స్టైల్ నాకు చాలా ఇష్టం. ఆయన ఎంచుకునే కథలు కూడా వాస్తవికతను ప్రతిబింబిస్తాయి. 'అరసన్'లో నా పాత్ర మునుపెన్నడూ చూడని రీతిలో ఉంటుంది. అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది. ఈ సినిమా కోసం నేను నార్త్ చెన్నై తాలూకు యాసను నేర్చుకున్నా' అని చెప్పింది ప్రియాంక మోహన్. 'అరసన్' చిత్రంలో విజయ్ సేతుపతి, ఆండ్రియా జెరేమియా, సముద్రఖని తదితరులు కీలక పాత్రల్ని పోషిస్తున్నారు.



# నందమూరి మోక్షజ్ఞ అరంగేట్రం

నందమూరి అభిమానులు సుదీర్ఘంగా నిరీక్షిస్తున్న క్షణం రానే వచ్చింది. అగ్ర కథానాయకుడు బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ తొలి చిత్రానికి రంగం సిద్ధమైంది. గత కొన్నేళ్లుగా వస్తున్న ఊహాగానాలను నిజం చేస్తూ ఆదివారం నందమూరి మోక్షజ్ఞ అరంగేట్ర చిత్రం తాలూకు ప్రకటన వెలువడింది. మల్లిడి వశిష్ట దర్శకత్వం వహించబోతున్న ఈ చిత్రాన్ని అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించబోతున్నారు. ఆదివారం మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయన్ని కలిసి శుభాకాంక్షలు అందజేశారు. 'కూన గుహను వీడింది. సింహంలా అడవిలోకి అడుగుపెట్టింది. హ్యాపీబర్త్‌డే మోక్షజ్ఞ' అంటూ మైత్రీ మూవీ మేకర్స్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టింది. సినిమా ఎంట్రీ విషయంలో మోక్షజ్ఞ పక్కా ప్రణాళికతో సిద్ధమయ్యారని, అన్ని అంశాల్లో శిక్షణ తీసుకున్నారని తెలిసింది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.




తన కెరీర్‌ను మోడల్‌గా ప్రారంభించిన కాయదు, 2021లో పూణే ఫ్రెష్ ఫేస్ కాంపిటీషన్‌లో విజేతగా నిలిచింది. అదే సంవత్సరం కన్నడ చిత్రం "ముగిల్‌పేట"తో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ప్రదీప్ రంగనాథన్ నటించిన 'డ్రాగన్' చిత్రంతో హీరోయిన్ కయాదు లోహర్ మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతకు ముందుకు ఈ అమ్మడు తెలుగులో అల్లూరి అనే సినిమా చేసింది. కానీ ఆ సినిమా పెద్దగా ఆకట్టుకుకొలేదు. ఇక ఈ చిన్నది ఫంకీ సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ను ఆకట్టుకుంది. కానీ ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు. ప్రస్తుతం ఆమె తమిళం, తెలుగు చిత్రసీమలలో చాలా బిజీగా ఉంది. సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. మరోవైపు తెలుగులోనూ బ్యాక్ టూ బ్యాక్ అవకాశాలు అందుకుంటుంది. ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని నటిస్తున్న ది ప్యారడైజ్ సినిమాలో కాయదు హీరోయిన్ గా నటిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా కయాదు లోహర్ చేసిన కొన్ని కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సినిమాల్లో ఆడవాళ్లను చూపించే విధానంపై కయాదు లోహర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. సినిమాల్లో మహిళలను కేవలం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించే ఐటెమ్ లా చూపించే ధోరణిని తాను ఒప్పుకోనని తేల్చి చెప్పింది కాయదు. స్పష్టం చేశారు యంగ్ హీరోయిన్ కయాదు లోహర్. కథ, పాత్ర డిమాండ్ చేస్తే పరిమితులకు లోబడి నటించడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, కేవలం లైమ్ లైట్ కోసమో లేదా సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడానికో అసభ్యకరమైన సన్నివేశాల్లో నటించే ఆలోచన తనకు అస్సలు లేదని చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అస్సాంలో పుట్టి పెరిగినా దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో సత్తా చాటుతోంది కాయదు లోహర్. తన అందం, అభినయంతో కుర్రకారులో క్రేజ్ తెచ్చుకుందీ ముద్దుగుమ్మ. మోడలింగ్ తో కెరీర్ మొదలు పెట్టిన కాయదు లోహర్. 'టైమ్స్ ఫ్రెష్ ఫేస్' పోటీల్లో విజేతగా నిలిచి అందరి దృష్టినీ ఆకర్షించిన కయాదు ఆ తర్వాత నటనారంగం వైపు అడుగులు వేశారు. కన్నడలో 'ముగిల్‌పేటే' చిత్రంతో కెరీర్ ప్రారంభించింది ఈ ముద్దుగుమ్మ ..

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020